RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.



Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 50 పేజీలు: 08 మంగళవారం 05 ఆగస్టు 2025



# చలో ఢిల్లీ..

ప్రజా గొంతుక డెస్క్ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం కాంగ్రెస్ పార్టీ 'చలో దిల్లీ' కార్యక్రమం చేపట్టింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ నేతలు చర్లపల్లి నుంచి ప్రత్యేక రైలులో దిల్లీ బయలుదేరారు.చర్లపల్లి రైల్వేస్టేషన్‌లో ఏఐసీసీ తెలంగాణ ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి జెండా ఊపి రైలును ప్రారంభించారు. వీరితో పాటు కాంగ్రెస్ శ్రేణులంతా దిల్లీకి బయల్దేరి వెళ్లారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును రాష్ట్రపతి ఆమోదించాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. బిల్లు ఆమోదించాలనే డిమాండ్‌తో ఈనెల 6న దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా చేపట్టనున్నారు.



# జగన్ భద్రతకు ప్రయివేటు సైన్యం

ప్రజా గొంతుక డెస్క్ మాజీ సీఎం జగన్ కీలక నిర్ణయం తీసుకున్నారు.జగన్ కు ప్రయివేటు సిబ్బందితో సెక్యూరిటీ కల్పించాలని పార్టీ నిర్ణయించింది. ఈ మేరకు కొత్తగా 40 మందితో భద్రత కల్పించనున్నారు. ఇప్పటికే పది మంది రిటైర్డ్ ఆర్మీ సిబ్బంది సేవలను జగన్ భద్రత కోసం వినియోగిస్తున్నారు. కొత్తగా ఈ 40 మందితో జగన్ వద్దకు దూసుకొచ్చే వారిని నియంత్రించటం.. రోప్ పార్టీ గానూ వ్యవహరించనున్నారు.



# కాళేశ్వరం నీళ్ల కోసం

ప్రజా గొంతుక డెస్క్ పంప్‌హౌస్ వద్ద ఉద్రిక్తత చోటుచేసుకున్నది. బీఆర్ఎస్ నాయకులను పంప్‌హౌస్‌లోకి పోలీసులు అనుమతించలేదు. ఈ క్రమంలో పోలీసులతో తీవ్ర వాగ్వాదం జరిగింది. ఇదే సమయంలో పార్టీ కార్యకర్తలు పంప్‌హౌస్ గేటు వద్దకు వచ్చి, లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించారు. ఈ సమయంలో భారీ బందోబస్తుతో శ్రేణులను అడ్డుకున్నారు. ఈ క్రమంలో కొప్పుల ఈశ్వర్, వినోద్‌కుమార్, పుట్ట మధు.. డీఎస్పీతో వాగ్వాదానికి దిగి గేటు వద్ద బైఠాయించారు. అనంతరం ఈఎన్సీ అమ్జద్ హుస్సేన్‌తో ఫోన్‌లో మాట్లాడారు. పంప్‌హౌస్ ద్వారా నీటిని పంపింగ్ చేసే అవకాశం ఉన్నా నీరు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. వారంలోగా పంపింగ్ చేయకపోతే రైతులతో కలిసి వస్తామని, మోటర్లు ఆన్ చేస్తామని స్పష్టంచేశారు.



# బీసీ రిజర్వేషన్లపై నాటకమాడుతున్న కాంగ్రెస్

ప్రజా గొంతుక డెస్క్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు విలేకరులతో మాట్లాడుతూ, బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇస్తే తాము మద్దతిస్తామని ప్రకటించారు.ముస్లింలకు ప్రతిపాదించిన 10శాతం రిజర్వేషన్లు తొలగించాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్లకు సంబంధించిన ఆర్డినెన్సు కాపీని రాష్ట్రపతికి కాంగ్రెస్‌నేతలు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. ఆ కాపీ పంపించాల్సింది గవర్నర్ కాదా అని రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. 10శాతం ముస్లిం రిజర్వేషన్లను ఎందుకు తొలగించరని ప్రశ్నిస్తే సమాధానం చెప్పని కాంగ్రెస్ ప్రభుత్వం, కేంద్రాన్ని బద్నాం చేస్తోందని ఆయన ఆరోపించారు.

# రాష్ట్ర హోదా వార్తలన్నీ వదంతులే

ప్రజా గొంతుక డెస్క్ ఆగస్టు 5న కేంద్రం స్టేట్ స్టేటస్‌పై కీలక ప్రకటన చేస్తుందని చాలామంది భావిస్తున్నారు. అయితే.. ఈవార్తల్ని సీఎం అబ్దుల్లా ఖండించాడు. 'మళ్లీ జమ్మూకశ్మీర్‌కు స్టేట్ హుడ్ ఇస్తారనే వార్తలు నా చెవిన పడ్డాయి. అయితే.. అవి నిజమని నాకైతే నమ్మకం కుదరడంలేదు. రేపు ఏమీ జరగదని నేను మనస్ఫూర్తిగా విశ్వసిస్తున్నా. కాకపోతే అసెంబ్లీ వర్షాకాల సమావేశంలోనే ఈ అంశంపై స్పష్టత వస్తుందనే ఆశాభావంతో ఉన్నాను' అని ఎక్స్ వేదికగా అబ్దుల్లా వెల్లడించారు



# స్పోర్ట్స్ హబ్‌కో చైర్మన్‌గా ఉపాసన

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ ప్రభుత్వం రామ్ చరణ్ భార్య ఉపాసన కొణిదెలను స్పోర్ట్స్ హబ్ బోర్డ్ ఆఫ్ గవర్నెన్స్‌కు కో-ఛైర్మన్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ క్రీడా రంగాన్ని అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం స్పోర్ట్స్ పాలసీ తీసుకొచ్చింది.తెలంగాణను జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో క్రీడా కేంద్రంగా మార్చే లక్ష్యంతో ప్రభుత్వం స్పోర్ట్స్ హబ్‌ను ఏర్పాటు చేసింది. ఈ హబ్‌ను నిర్వహించడానికి బోర్డ్ ఆఫ్ గవర్నెన్స్ ఏర్పాటు చేశారు. ఛైర్మన్‌గా సంజీవ్ గోయెంకాను కో-ఛైర్మన్‌గా ఉపాసన కొణిదెల నియమించారు.





## బీసీ సమాజానికి వ్యాపార సముదాయం నిర్మించాల్సిందే!

### రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలి

### సరూర్ నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి డిమాండ్

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం సరూర్ నగర్ లో కార్పొరేటర్ ఆకుల శ్రీ వాణి మాట్లాడుతూ... బీసీ యువతకి ఆర్థికంగా నిలదొక్కుకునే మార్గాలు కల్పించాలంటే...బీసీ కుటుంబాలకు ఉద్యోగ, వ్యాపార అవకాశాలు అందాలంటే...బీసీల అభివృద్ధిపై నిజమైన ప్రేమ, బాధ్యత ఉన్నదంటే... హెచ్ఎండిఏ కాంప్లెక్స్‌లోని పాత కోర్టు స్థలాన్ని హెచ్ఎండిఏ నుండి ప్రభుత్వ స్వాధీనంలోకి తీసుకొని,ఆ ప్రాంతాన్ని బీసీ కమ్యూనిటీ కమర్షియల్ కాంప్లెక్స్‌గా అభివృద్ధి చేయాలి.ఒక మంచి నిర్ణయం...బీసీ కుటుంబాల జీవితాలను మార్చగలదు.


## రోడ్లపై గుంతలు స్థానికులకు ఇబ్బందులు.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 04: మెదక్ జిల్లా. శివంపేట మండలం, దొంతి గ్రామంలో రోడ్ల పరిస్థితి అధ్వానంగా మారింది. స్థానిక పంచాయతీ కార్యాలయం నుంచి బుడిగి ఆంజనేయులు ఇంటి వరకు ఉన్న ప్రధాన రోడ్డుపై మిషన్ భగీరథర్ పైప్ లైన్ కోసం తవ్విన గుంతలతో రోడ్డు పూర్తిగా అద్వానంగా తయారయ్యింది. పెద్ద పెద్ద గుంతలు ఏర్పడడంతో వర్షం పడితే వర్షం నీరు గుంతలలో చేరడంతో గ్రామ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, అధికారులు స్పందించి గుంతలు పూడ్చివేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## పెద్దల తీర్పు నచ్చక వ్యక్తి ఆత్మహత్య

మద్దూరు::(ప్రజాగొంతుక,ప్రతినిది.బాలకృష్ణ) ఆగస్ట్:04:సిద్దిపేట జిల్లా, మద్దూరు మండలం, లద్నూరు గ్రామానికి చెందిన శనిగరం ఎల్లయ్య, వయసు 60 సంవత్సరాలు, వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నాడు. ఇతనికి ఒక కుమారుడు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు, మరియు ఎల్లయ్యకి అతని అన్న శనిగరం కిష్టయ్య ఉన్నాడు, వీరిద్దరికీ వారసత్వంగా వచ్చినటువంటి ఆరున్నర ఎకరాల వ్యవసాయ భూమి ఉంది, ఇట్టి భూమిలో భాగంగా ఒక్కొక్కరి చొప్పున రెండు ఎకరాల 10 గుంటల భూమిని పంచుకుని అట్టి వ్యవసాయ భూములకు వెళ్లడానికి దారిని ఏర్పాటు చేసుకొని ఉపయోగించుకుంటున్నారు. ప్రస్తుత ఈ మధ్యకాలంలో శనిగరం కిష్టయ్య ఎకరం 20 గుంటల భూమిని కొనుగోలు చేయగా ఆ భూమిలోకి వెళ్లడానికి కూడా అదే దారిని ఉపయోగిస్తున్నాడు. అందు కారణంగా ఎల్లయ్య కిష్టయ్య అనే అన్నదమ్ములు ఇద్దరికీ గత కొద్ది రోజుల క్రితం నుండి గొడవలు జరుగుతూనే ఉండటంతో, ఇట్టి విషయం పై న్యాయం కోసం పెద్దమనుషులను ఇరువురు సంప్రదించగా, పెద్ద మనుషుల పంచాయతీ సమక్షంలో మాట్లాడడం జరిగింది. తదనంతరం వారు ఇచ్చిన తీర్పు శనిగరం ఎల్లయ్యకు వ్యతిరేకంగా వచ్చిందని, సరైనది కాదని, పెద్దమనుషులు తప్పుడు తీర్పు ఇచ్చారని, తనకు న్యాయం జరగలేదని తీవ్ర మనస్థాపానికి గురై తేది-03-08-2025-ఆదివారం రోజు ఇంచుమించు మధ్యాహ్నం మూడు గంటల 30 నిమిషాల సమయాన తనకున్నటువంటి వ్యవసాయ భూమిలో గల చింత చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తన కొడుకు శనిగరం రామాంజనేయులు తెలియజేశారు. ఇట్టి విషయంపై సంబంధిత మద్దూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా, ఇచ్చిన దరఖాస్తు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మద్దూరు ఎస్.ఐ షేక్ మహబూబ్ తెలియజేశాడు.





### నాగార్జున సాగర్ బుద్ధ వనాన్ని సందర్శించిన.....

## సినీ నటి యమున

(నల్లగొండ జిల్లా ప్రతినిధి) షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు :04నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ బుద్ధవనాన్ని సందర్శించిన సినీ నటి యమున పది రోజులుగా నాగార్జున విపస్యన ధ్యాన కేంద్రంలో జరిగే విపస్యన కోర్సుకు హాజరయ్యారు.కోర్సు పూర్తికావడంతో బుద్ధవనాన్ని సందర్శించారు.మహా స్థూపంలోని పంచముఖ బుద్ధుడి వద్ద జ్యోతి వెలిగించారు. నిర్వాహకులు రవిచంద్ర ఆమెను పంచశీల కండువాతో సత్కరించారు.అనంతరం గైడ్ సత్యనారాయణ మహాస్థూపం,ధ్యానవనం, జాతకపార్కు విశేషాలను వారికి వివరించారు.సమావేశ మందిరంలో బుద్ధవనం లఘు చిత్రాన్ని వీక్షించారు...

## చెరువులను కబ్జా చేస్తే ఊరుకునేది లేదు

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్ మునుగోడు నియోజకవర్గంలో చెరువు లను కబ్జా చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. చెరువులు నిండుగా ఉంటే జీవజాతులు సంతోషంగా ఉంటాయని జీవజాతులన్నీ ఉన్నచోట జీవై వైవిధ్యం ఉట్టి పడుతుందన్నారు. సోమవారం ఉదయం మునుగోడు పట్టణాన్ని అనుకొని ఉన్న పెద్ద చెరువును మార్నింగ్ వాక్ చేసుకుంటూ పరిశీలించారు.. 395 ఎకరాలు ఉన్న మునుగోడు పెద్ద చెరువు మొత్తం కబ్జాకు గురైందని స్థానిక నాయకులు గౌరవ ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగ పెద్ద చెరువును, చెరువు కట్ట ను, అలుగు ను పరిశీలించారు.తహసిల్దారు, సర్వేయర్ స్థానిక ఎంపీడీవోలతో కలిసి కట్ట మీదే రెవెన్యూ మ్యాప్ ను పరిశీలించారు.రెవిన్యూ రికార్డుల ప్రకారం రెవెన్యూ మ్యాప్ ప్రకారం చేపట్టాల్సిన పనులను అధికారులకు సూచించారు.మొత్తంగా ఎంగేజ్మెంట్ సర్వే నిర్వహించి చెరువు కబ్జాకు గురైతే ఆ కబ్జా చేసిన వారికి నోటీసులు పంపించి చెరువు బార్డర్స్ ఫిట్ చేయాలన్నారు.చెరువు కట్టను స్ట్రెంతెన్ చేసి వెడల్పు చేయాలన్నారు.. చెరువు లోపలి భాగం వరకు లోతుగా మట్టిని తొలగించి చెరువు నిండుగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.. రాబోయే కాలంలో చెరువులను సుందరీకరణ చేస్తామని నల్గొండ రోడ్డు నుండి నార్కెట్పల్లి రోడ్డు వరకు కట్టమీదగా రోడ్డు వెడల్పు పనులు కూడా చేపడుతామని అన్నారు.చెరువు ల్యాండ్ తో పాటు ఎఫ్టిఎల్ ల్యాండ్ ఎంత ఉంది అనేది కూడా నివేదిక సమర్పించాలని స్థానిక తాసిల్దార్ కి ఆదేశించారు.ఈ పరిశీలనలో స్థానిక నాయకులతో పాటు మునుగోడు ఇన్చార్జి తహసిల్దార్ నరేష్, మునుగోడు ఇన్చార్జి ఎంపీడీవో విజయభాస్కర్, నీటిపారుదల శాఖ డి ఈ ప్రేమ్ కుమార్, సర్వేయర్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.





## స్థానికులకే డబుల్ బెడ్ రూమ్స్ ఇస్తాం: కేఎల్ఆర్

ప్రజాగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మాజీ ఎమ్మెల్యే పిచ్చన్న గారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ...డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను స్థానికులకే కేటాయించాలని లెనిన్ నగర్ వాసులు, మహిళలు తుక్కుగూడ కార్యాలయంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి కలిసి విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్ మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇళ్లు, గతంలో అసంపూర్తిగా నిలిచిపోయిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను తప్పకుండా స్థానికులకే కేటాయించేలా చేస్తామని హామీ ఇచ్చారు.సంబంధిత హౌసింగ్ అధికారులతో మాట్లాడి అసంపూర్తిగా మిగిలిన పనులను వెంటనే పూర్తి చేయాలని... కాంట్రాక్టర్ల బిల్లులను సైతం మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు కిచ్చెన్న.లమరోపక్క గతంలో ఇందిరమ్మ ఇళ్లకు డబ్బులు వచ్చి మధ్యలో ఆగిపోయిన నిర్మాణాలు, కూల్చివేసిన ఇళ్లకు సైతం కొత్త జాబితాలో అవకాశం కల్పించి పేదలకు డబ్బులు వచ్చేలా చేయాలని తుమ్మలూర్ కాంగ్రెస్ నేతలు లక్ష్మారెడ్డిని కోరారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో జాగా సరిపోకా... చిన్న చిన్న అడ్జస్ట్ మెంట్స్ చేసుకున్న వారికి సైతం రూ.5లక్షలు వచ్చేలా చూడాలని మెహబత్ నగర్ ఇళ్ల లబ్ధిదారులు కేఎల్ఆర్ ను కోరారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పూర్తి అయిన డబుల్ బెడ్ రూమ్స్ ఇవ్వకపోగా... ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరించారని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి విమర్శించారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ నేతలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.





## నాచురల్స్ సెలూన్ ప్రారంభించిన సబితా ఇంద్రారెడ్డి.

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని ఇమాంగూడలో నాచురల్స్ సెలూన్ ను మిర్యాలగూడ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి తో కలిసి ప్రారంభించిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి కార్యక్రమంలో.. బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సబితమ్మ అభిమానులు ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



### కటిక పల్లి ముదిరాజ్ సంఘం అధ్యక్షునిగా..

## నూకం సురేందర్ ముదిరాజ్

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల్ ముదిరాజ్ మహా సభ అధ్యక్షులు పిట్టల పాండు ముదిరాజ్ ఆధ్వర్యంలో కటిక పల్లి గ్రామం లో ముదిరాజ్ సంఘము కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ముదిరాజ్ జనరల్ సెక్రటరీ గా బుర్రకాయల బాలకృష్ణ ముదిరాజ్ వైస్ ప్రెసిడెంట్ గా మేకం దనంజయ ముదిరాజ్ కోశాధికారి బూడిద బాలరాజు ముదిరాజ్ యూత్ అధ్యక్షులు గా ఎక్కల రమేష్ ముదిరాజ్ యూత్ వైస్ ప్రెసిడెంట్ మేకం శివ ముదిరాజ్ యూత్ జనరల్ సెక్రటరీ గా ఎడ్ల శివ ముదిరాజ్ నియమితులు కావడం జరిగింది.లిఈ కార్యక్రమం లో...సీనియర్ మండల్ నాయకులు కాకి రాములు ముదిరాజ్, ఎడ్ల బాబు రావు ముదిరాజ్,కుర్ణమోని జయందర్ ముదిరాజ్, డీల్లి వెంకటేష్ ముదిరాజ్ మండల్ జనరల్ సెక్రటరీ డీల్లి శ్రీధర్ ముదిరాజ్,కోర్మీ సురేందర్ ముదిరాజ్, కోశాధికారి సన్నీళ్ల వెంకటేష్ ముదిరాజ్ మాజీ గ్రామ అధ్యక్షులు మేకం శ్రీకాంత్ ముదిరాజ్ కటిక పల్లి సీనియర్ గ్రామ నాయకులు ఎడ్ల ఆంజనేయులు ముదిరాజ్, మేకం సురేందర్ ముదిరాజ్, నూకం నరేష్ ముదిరాజ్,దుడ్డు పురుషోత్తంముదిరాజ్,ఎక్కల ప్రభాకర్ ముదిరాజ్, మేకం శ్రీధర్ ముదిరాజ్,ఎడ్ల లక్ష్మయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## మానవత్వాన్ని చాటుకున్న తోటి డ్రైవర్లు



(నల్లగొండ జిల్లా ప్రతినిధి) షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు:04నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం26.07.2025రోజున ముసలమ్మ చెట్టు వద్ద బైక్ ప్రమాదంలో చనిపోయిన హాలియ గ్రామ స్కూల్ వ్యాన్ డ్రైవర్ నెర్మాటి. మధుసూదన్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన హాలియా డ్రైవర్లు తమ వంతుగా 20000 వేలు రూపాయలు అందించడం జరిగింది

## హార్దిక జన్మదిన శుభాకాంక్షలు హరినాథ్



ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)రంగారెడ్డి జిల్లా అన్వేషణ రిపోర్టర్ పద్మారావు పెద్ద కుమారుడు మహేశ్వరం మండలం, కోళ్ల పడకల గ్రామం) ఈ లాంటి పుట్టినరోజులు మరెన్నో ఆనందంగా,ఆరోగ్యంగా,అభివృద్ధితో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము.

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## యూరియా కొరకు రైతులను ఇబ్బంది చేస్తే సహించేది లేదు


### రైతు సంఘం మండల కార్యదర్శి ఊకంటి రవికుమార్ డిమాండ్

ప్రజా గొంతుక ఆగస్టు 4 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధిములకలపల్లి:యూరియా కు ఎటువంటి షరతులు లేకుండా రైతులకు యూరియా కట్టలు వెంటనే ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి ఊకంటి రవికుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండల కేంద్రంలోని కమలాపురం గ్రామంలో గొగ్గల ఆదినారాయణ అధ్యక్షతన లోజరిగిన తెలంగాణ రైతు సంఘం గ్రామ కమిటీ సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు.యూరియా కొరకు రైతులు పిఏసిఎస్ బ్యాంకు ముందు రైతులు ప్రతిరోజు క్యూలో నిలబడి యూరియా కట్టలు తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. ఒకపక్క రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని రైతాంగానికి ఎరువుల కొరత లేకుండా రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూస్తున్నామని రాష్ట్ర మంత్రులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటనలు బూటకమని ఎదవ చేశారు. రైతులకు ఇబ్బందులు గురి చేస్తే సహించేది లేదని ఆయన డిమాండ్ చేశారు.రైతులకు ఎటువంటి షరతులు లేకుండా క్యూ లైన్ లో నిలబడే పరిస్థితి లేకుండా ప్రతి రైతుకు యూరియా ఎరువులు కట్టలు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం 24 గంటల కరెంటు అని పేరు చెబుతూ ఈరోజు రైతులకి సరైన టయానికి కరెంటు లేకపోవడంతో రైతులు వ్యవసాయ సీజన్ ఒకపక్క వర్షాలు లేక రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.గంటకి ఒకసారి కరెంటు పోతూ రైతులు పంట పొలాలు తడవక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ఎండాకాలంలో పండించిన రైతులకు నేటి వరకు బోనస్ రాక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు.ప్రభుత్వం సన్న ధాన్యం కొనుగోలు చేసిన రైతులందరికీ తక్షణమే బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు.వాసం వెంకటేశ్వర్లు,గోగ్గల పాపారావు,బత్తుల వెంకటేశ్వర్లు,గోగ్గుల నవి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన కలెక్టర్ హనుమంతరావు

వలిగొండ ఆగస్టు 4 ప్రజా గొంతుక ప్రతినిధి వలిగొండ మండలంలోని నాగారం గ్రామంలో సోమవారం భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు మరియు లబ్ధిదారులతో మాట్లాడుతూ త్వరగా ఇండ్లు పూర్తి చేసుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట ఎంపీడీవో జలంధర్ రెడ్డి. ఏపీవో ఏపీఎం తదితరులు పాల్గొన్నారు



## స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపిని ఆశీర్వదించండి

ప్రజా గొంతుక/మల్యాల మద్దుట్ల ఎంపీటీసీ కన్వీనర్ నీలం రవి ఆధ్వర్యంలోఇంటింటికి బిజెపి మహాజన్ సంపర్క్ అభియాన్ లో భాగంగా మద్దుట్ల గ్రామంలో.315.316.వబూత్ అధ్యక్షులు సంకుర్తి తిరుపతి. కిల్లిటి రమేష్. నీలం రవి. ఆధ్వర్యంలో ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో గ్రామస్తులతో వివరిస్తూ ప్రధాని నరేంద్ర మోడీ 11 సంవత్సరాల సుపరిపాలన గ్రామాలలో అభివృద్ధి పనులు నరేంద్ర మోడీ బిజెపి కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులతోటే జరుగుతున్నాయని యువకులు మహిళలు రైతులను అన్ని రంగాలలో అభివృద్ధి దిశగా కేంద్ర ప్రభుత్వం సహకారం అందిస్తుందని రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపిని ఆశీర్వదించాలని కరపత్రాల పంపిణీ చేశారు. కార్యక్రమంలో గంగిరెడ్డి. కూసరి మల్లయ్య. నక్క ఆనందం. రామచంద్రం.చంద్రశేఖర్. శంకర్. మధు. రాకేష్. తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వానికి మచ్చ తెస్తున్న ఇందిరమ్మ కమిటీలు



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావురాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు చేరువయ్యే విధంగా ప్రతిష్టాత్మకంగా అమలు పరుస్తున్న సంక్షేమ పథకాల ఫలాలు రాజకీయ జోక్యంతో అర్హులకు అందక ప్రభుత్వంపై ప్రజలకు వ్యతిరేకత పెరిగేలాగా చేస్తున్నారని ఇందిరమ్మ కమిటీ సభ్యులు వ్యవహరిస్తున్న తీరు వలన అనర్హులను అందలమెక్కిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను కట్టబెడుతూ పేద ప్రజలకు అందవలసిన ఫలాలను అందకుండా అన్యాయం చేస్తూ ప్రభుత్వానికి మచ్చ తెస్తున్నారని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య, మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర రావు విమర్శించారు. ఎర్రుపాలెం మండల పరిధిలోని జమలాపురం గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలు అందని అర్హుల జాబితాను సిద్ధపరిచి జమలాపురం గ్రామపంచాయతీ కార్యదర్శి కుమార్ కు ప్రజావాణిలో తహసిల్దార్ ఉషాశారద కు అర్హులైన లబ్ధిదారులకు న్యాయం చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని లబ్ధిదారుల దరఖాస్తులను అందించారు. జమలాపురం గ్రామపంచాయతీ వద్ద అర్హులైన లబ్ధిదారులతో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ కమిటీ సభ్యులు తన అనుయాయులకు తనకు నచ్చిన వారికి మాత్రమే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయించారని అర్హులైన పేదలకు అన్యాయం చేశారని విమర్శించారు.జమలాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు ఇళ్ల స్థలాల కొరకు రేషన్ కార్డులకు దరఖాస్తులు,వృద్ధాప్య పెన్షన్ దరఖాస్తుదారులు అధిక సంఖ్యలో దరఖాస్తు చేసుకొనగా వాటి పరిష్కారం కొరకు ప్రజావాణిలో సంబంధిత అధికారులకు అందించడం జరిగిందని అన్నారు. దరఖాస్తుదారులు వీటి పరిష్కారం కోసంఎదురుచూస్తున్నారని వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను కోరారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో అధికారుల ప్రమేయం లేకుండా ఇందిరమ్మ కమిటీ సభ్యులు తమ ఇష్టానుసారం లబ్ధిదారులను ఎంపిక చేశారని విమర్శించారు. ఈ విషయంలో అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారని అసలు పట్టించుకోలేదని విమర్శించారు.ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు గ్రామాలలో రీ సర్వే చేసి నిజమైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలలో ఎటువంటి అన్యాయం జరగకుండా లబ్ధిదారులను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గొల్లపూడి పెద్ద కోటేశ్వరరావు పెసరమల్లి ఏమెలమ్మ నాగులవంచ వెంకట్రామయ్య కూడలి నాగేశ్వరరావు తాళ్లూరు వెంకటనారాయణ స్థానిక గ్రామ శాఖ నాయకులుతదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర టెక్నికల్ అసిస్టెంట్ అసోసియేషన్ లోకి ఖమ్మం జిల్లా నుంచి నలుగురికి చోటు





ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుమహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో పని చేస్తున్న టెక్నికల్ అసిస్టెంట్ ల పూర్తి స్థాయి రాష్ట్ర కమిటీని యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నర్సింహా స్వామి వారి సన్నిధిలో నిన్న ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఏనుగు వెంకట్రాంరెడ్డి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగింది. దీనిలో భాగంగా ఖమ్మం జిల్లా నుండి నలుగురు టి ఎ లను రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. 1)మేరుగు శ్రీనివాసరావు (పెనుబల్లి)రాష్ట్ర ఉపాధ్యక్షుడు2) ఆవుల సంతోష్ కుమార్ (మధిర)రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ 3) మద్దాలి శ్రీనివాస్ (ఐడిఓసి)రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ4) ఎ.సౌజన్య (రఘునాదపాలెం) లురాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.రాష్ట్ర కమిటీ లో ఎన్నికయిన సభ్యులకు ఖమ్మం జిల్లా టెక్నికల్ అసిస్టెంట్ ల సంఘం అధ్యక్షులు పగిడిపల్లి మనోహర్ రావు గౌరవ అధ్యక్షులు షేక్ నజీర్ కోశాధికారి అదుర్తి రమేష్ కుమార్ మరియు అసోసియేషన్ సభ్యులు జిల్లా టెక్నికల్ అసిస్టెంట్ లు అభినందనలు తెలిపారు.

## బనకచర్ల".. ప్రాజెక్టు పేరుతో అవాకులు చవాకులు పేలటం మానండి





ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుటి.డి.పి రాష్ట్ర నాయకుడు చేకూరి.శేఖర్ బాబు మధిర పట్టణ అధ్యక్షుడు మల్లాది.హనుమంతరావు, ఐ.టి.డి.పి నాయకుడు వేమూరి.సునీల్ జిల్లా నాయకుడు వంగాల.రామకోటి మధిర మండల అధ్యక్షుడు మార్నీడి.పుల్లారావు మాట్లాడుతూ "బనకచర్ల" ప్రాజెక్టు పేరుతో జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా.చంద్రబాబునాయుడు యువనేత మంత్రి శ్రీ నారా.లోకేష్ పై బి.ఆర్.యస్ నాయకులు కే.టి.ఆర్, హరీష్ రావు విషం చిమ్ముతున్నారని వీరు సెంటిమెంటు రాజకీయాలు చేసినా తెలంగాణ ప్రజలు పట్టించుకోరని టి.డి.పి నాయకులు మండిపడ్డారు.బి.ఆర్.యస్ ట్రాప్ లో పడి తెలంగాణ రాష్ట్ర మంత్రులు కూడా తాజాగా కొన్ని వ్యాఖ్యలు చేశారని నాయకులు పేర్కొంటూ భవిష్యత్తులో ఇలా ఏ పార్టీకి చెందిన వారు టి.డి.పి నాయకత్వం మీద అనవసర విమర్శలు చేసినా సరైన రీతిలో స్పందించటం జరుగుతుందని తెలిపారు.తెలంగాణలో టి.డి.పి, బి.జె.పి,జనసేన కూటమి ఏర్పడకూడదనేది బి.ఆర్.యస్ ఎజండా అన్నారు విద్వేషాలు రెచ్చగొట్టే పయత్నం చేసే అన్ని శక్తులకు గుణపాటం తప్పదన్నారు. ఈ ప్రకటన చేసిన వారిలో యలమంచలి శివ అనుమ్షెలు సతీష్ తదితరులున్నారు



## సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా మూడోసారి పాలమాకుల జంగయ్య

### శంషాబాద్‌లో రాష్ట్ర, జిల్లా నేతల శుభాకాంక్షలు

శంషాబాద్, ఆగస్టు 4:ప్రజా గొంతుక న్యూస్
సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా మూడోసారి ఎన్నికైన పాలమాకుల జంగయ్యను సోమవారం శంషాబాద్‌లో రాష్ట్ర, జిల్లా నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు.ఈ సందర్భంగా సిపిఐ తెలంగాణ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యుడు పుస్తకాల నర్సింగ్‌రావు, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు, సిపిఐ శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి అనంతగిరి మాట్లాడుతూ "జిల్లా వ్యాప్తంగా పేదలకు న్యాయం చేయాలని, నిరుపేదలకు తెల్ల రేషన్ కార్డులు, పింఛన్లు అందించాలనే లక్ష్యంతో, కాలనీలు, బస్తీలలో మౌలిక వసతులు మెరుగుపరిచే దిశగా అనేక ఉద్యమాలు చేసిన నాయకుడు మా జంగన్న" అని పేర్కొన్నారు.ఇకముందు కూడా ప్రజా సమస్యలపై, సిపిఐ జిల్లా సమితి పిలుపు మేరకు, జిల్లా వ్యాప్తంగా జరిగే ఉద్యమాలలో నిరంతరం పాల్గొంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్. యాదగిరి, కన్యగారి నరసింహారెడ్డి, ఎం.ఏ. రియాజ్, మున్సిపల్ రంగం, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు రామావత్ సక్రునాయక్, ఏఐటీయూసీ శంషాబాద్ మండల కార్యదర్శి రాజు తదితరులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మి డబ్బులు రాలేదు -ఇందిరమ్మ ఇల్లు రాలేదు




ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి గత ప్రభుత్వములో కలెక్టర్ ఆదేశాలతో ప్రభుత్వ అధికారులు ఇంటి ఇంటికి తిరిగి గృహలక్ష్మి లబ్దిదారులకు ఇచ్చిన ప్రొజిడింగ్ (గృహ అనుమతి పత్రం )వారి అందరికి డబ్బులు విడుదల చెయ్యాలి అని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద గారికి వినతి పత్రం ఇచ్చి ప్రభుత్వాని డిమాండ్ చేసిన తిమ్మంపేట మాజీ సర్పంచ్ మోడెం విద్యాసాగర్‌తిమ్మంపేట గ్రామములో 23మంది గృహలక్ష్మి లబ్దిదారులకు సంబంధించి డబ్బులు కలెక్టర్ గారి నిధులల్లో గత ప్రభుత్వం డబ్బులు జమ చేయడం జరిగింది. అట్టి నిధులను లబ్దిదారులకు అందివ్వాలని హైకోర్టు కూడా ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. కానీ ఇప్పటివరకు దాని ఊసే లేదు లబ్ది దారులు ఉన్న ఇండ్లను కూల్చివేసి అన్ని కూడా నిర్మాణ దశలో ఉండి మధ్యలోనే ఆపి వేయడం జరిగింది వర్షాల వలన చాలా ఇబ్బందులు పడుతున్నారు అని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమములో గ్రామములోని లబ్ది దారులు మ్యాక సూరక్క, దండు మల్లికాంబ, బండి సంధ్య, దండు కలమ్మ, మ్యాక ఇంద్రమ్మ తదితరులు పాలుగోన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం 05 ఆగస్టు 2025

## బి.ఆర్.ఎస్ పార్టీ మాజీ సర్పంచ్, మాజీ ఉప్ప సర్పంచ్ బీజేపీ లో చేరిక



గండీడ్ ఆగస్టు 4 ప్రజా గొంతుక న్యూస్మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలందేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారి 11 ఏళ్ల అభివృద్ధి ప్రాతిపదిక, దేశ రక్షణలో అమితమైన నిబద్ధత, సామాజిక సంక్షేమ పథకాలపై అమలు చేసిన విధానాలు ు ప్రజల్లో విశ్వాసాన్ని నింపాయి. ఈ నేపథ్యంలో గండీడ్ మండలం చెందిన కొంతమంది నాయకులు బి ఆర్ ఎస్ పార్టీని వీడి బీజేపీలో చేరారు.చేరిన నాయకులు
బి ఆర్ ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ ఎరుకలి రాములు ఉమ్మడి గ్రామపంచాయతి రంగ రెడ్డి పల్లి. బి ఆర్ ఎస్ పార్టీ మాజీ ఉప్ప సర్పంచ్ బోయ కుర్మయ్య గోవింద్ పల్లిఈ నేతల చేరికకు గండీడ్ బిజెపి మండలం అధ్యక్షులు క్యాసారం విజయ్ కుమార్ రెడ్డి చొరవ కీలకంగా నిలిచింది. బీజేపీ సిద్ధాంతాలు, నాయకత్వం పట్ల నమ్మకంతో ఈ నాయకులు ప్రజాసేవలో కొత్త దిశగా అడుగులు వేస్తున్నారని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు డా. కొప్పుల రాజశేఖర్ రెడ్డి, ఓబీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ వెన్న ఈశ్వరప్ప, బిజెపి రాష్ట్ర నాయకులు గిరిమోని శ్రీనివాస్, పరిగి అసెంబ్లీ కో కన్వీనర్ శంకర్ నాయక్, బీజేపీ సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి, సుధాకర్ ఆచారి , మాజీ మండల అధ్యక్షులు ప్రభు నాయక్ , మహిపాల్, మండల ప్రధాన కార్యదర్శి రాజు, శ్రీనివాస్ గౌడ్, మల్కయ్య, భద్రేశ్వర్, నరసింహులు, సంతోష్ నాయక్, బాలయ్య, నరేందర్, బి శ్రీను, ఎం నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



## క్లాత్ రెడీమేడ్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్ సోమవారం రోజున మత్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవాలయం వద్ద చౌటుప్పల క్లాత్ %ఢ% రెడీమేడ్ అసోసియేషన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. జిల్లా చంద్రయ్య అధ్యక్షతన నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటీ అధ్యక్షులుగా కర్నాటి శ్యాంప్రసాద్, కార్యదర్శిగా సుంక్కి గణేష్, కోశాధికారిగా మసరం యాదగిరి లను ఎన్నుకోవడం జరిగింది. నూతన అధ్యక్షులుగా ఎన్నికైన కర్నాటి శ్యాంప్రసాద్ మాట్లాడుతూ. చౌటుప్పల్ లో కరోనా తరువాత వ్యాపారంలో సమతుల్యత లోపించి చిరు వ్యాపారులు వ్యాపారం చేయలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. చేనేత, క్లాత్ అండ్ రెడీమేడ్ వస్త్రాలపై ప్రభుత్వం ఇప్పటికైనా ఆలోచించి జివస్టిని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.చౌటుప్పల్ లోని వస్త్ర వ్యాపారుడు ఎదురుకుంటున్న సమస్యలపై అడగడానికి ముందుంటానని అన్నారు. వస్త్ర వ్యాపారులు ఎంతో నమ్మకం తోటి నన్ను అధ్యక్షునిగా ఎందుకున్నందుకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు.నూతన ఉపాధ్యక్షులుగా.పులిపాటి చిరంజీవి,సహాయ కార్యదర్శిగా.పున్న రామకృష్ణ, గౌరవ సభ్యులుగా.బాష్పాల జగదీష్ గంజి రవి,రావుల ముత్యాలు,గౌరవ సలహాదారులుగా.గోశిక స్వామి,తడక నరసింహ,పున్న సత్యనారాయణ,పిల్లల మరి అశోక్,జిల్లా బిక్షం,ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో వస్త్ర వ్యాపారులు, లగ్గోని శ్రీనివాస్, ఉప్పల లింగస్వామి, గోశిక కరుణాకర్, గోశిక పాండు, దేవులపల్లి గణేష్, జిల్లా శంకర్, పుట్ట బత్తిని రవి, లోక విష్ణు, దొంత మల్లేష్, ఇమ్మడి కిషోర్, ములుగు లక్ష్మయ్య, ఉబ్బు బిక్షపతి, తదితరులు పాల్గొనడం జరిగింది.




## సెమినార్ ను జయప్రదం చేయండి.

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుఅమరజీవి రైతు బాంధవుడు మధిర మాజీ శాసనసభ్యు లు ప్రియతమ నాయకుడు కామ్రేడ్ బోడపూడి వెంకటేశ్వరరావు 28వ వర్ధంతి (ఆగష్టు 5 )సందర్భంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక వి ఎస్ సెంట్రల్ ఫంక్షన్ హాల్ తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర మధిర నందు సెమినార్ నిర్వహించడం జరుగుతుంది. ఈ సెమినార్లో ముఖ్య వక్తగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు హాజరుకానున్నారు. భారతదేశ వ్యవసాయ రంగం నేడు ఎదుర్కొంటున్న సవాళ్లు అనే అంశంపై సెమినార్ జరగనుంది కావున ఈ సెమినార్కు అమరజీవి బోడిపూడి వెంకటేశ్వరరావు అభిమానులు రైతులు వ్యవసాయ రంగ ప్రేమికులు సిపిఎం పార్టీ నాయకులు పార్టీ సభ్యులు సానుభూతిపరులు పెద్ద సంఖ్యలో హాజరై సెమినార్ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా సిపిఎం పార్టీ మధిర డివిజన్ కమిటీ విజ్ఞప్తి.

## నియోజకవర్గ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటా



ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్ యాదాద్రి భువనగిరిమునుగోడు నియోజకవర్గం ప్రజలనుకంటికి రెప్పలా కాపాడుకుంటామానవత్వానికి మారుపేరు అయినటువంటికాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి.నారాయణపురం మండలం సర్వేల్ గ్రామం సిలివెరు లింగస్వామి ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందిన వారి కుటుంబానికి అండగా నిలిచి 50వేల రూపాయలు ఆర్థిక సహాయం చెయ్యడంతో పాటు తన పిల్లలను గురుకుల పాఠశాలలో చదివించే బాధ్యత స్వయాన తానే తీసుకుంటానని.ఆ కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటాను అని హామీ ఇచ్చిన మహానుభావుడు చలమల్ల కృష్ణ రెడ్డి.పదవులతో పని లేదు ప్రజా క్షేత్రంలో ఉండుకుంటు ప్రజలకు అన్ని విధాలుగా సేవ చెయ్యడమే తన అంతిమ లక్ష్యం అని సూచించారు దానితో పాటు ప్రభుత్వం నుండి మృతి చెందిన కుటుంబానికి వర్తించే పథకాలు అమలు పరిచే విధంగా ప్రయత్నం చేస్తాను అని అన్నారు కార్యక్రమంలోలి శ్రీరామోజు హరికుమార్ చలమల్ల యువసేన అధ్యక్షులు మునుగోడు నియోజకవర్గంబోయ నరసింహ ఎల్లంకి నరేష్ గౌడ్ పగిళ్ల శ్రీను సికలమెట్ల అనిల్ కాట%శీ% శ్రీశైలం యాదవ్ చర్ల కృష్ణ సిలువేరు నవీన్ సిలువేరు శివ సిలివేరు నరేందర్ తదితరులు ఉన్నారు .

## సీసీ రోడ్ కు శంకుస్థాపన చేసిన డా.కోట రాంబాబు.....



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుమధిర మండలం ఇల్లూరు గ్రామంలో ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురామ్ రెడ్డి కృషితో ఎంపీ లాడ్ నిధుల ద్వారా మంజూరు అయిన సీసీ రోడ్ ను జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో బురద లేని అంతర్గత రోడ్లు పూర్తి చేయడమే ధ్యేయంగా ఖమ్మం జిల్లా పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురామ్ రెడ్డి కృషితో మంజూరు అయిన అంతర్గత రోడ్స్ కి శంకుస్థాపన చేసిన సందర్భంగా ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురామ్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారుఈ కార్యక్రమంలో పి ఏ సి ఎస్ చైర్మన్ కటికల సీతారాం రెడ్డి, రిటైర్మెంట్ టీచర్ కోట జయరాజు గ్రామ మాజీ సర్పంచ్ కోట రామారావు కపిలవాయి సత్యనారాయణ రాజు మార్త ఈశ్వర్ రావు మిద్దె వెంకటేశ్వర్లు అద్దంకి పూర్ణయ్య కూరపాటి కుమార్ కోట సుభాష్ వెంకటరత్నం పారా బాలస్వామి పార పుల్లయ్య పార లక్ష్మయ్య కటారపు పున్నయ్య శివ కారుమంచి అప్పారావు కోట నిరంజన్ రామారావు దాసు జమలయ్య గంగాధరి బుజ్జమ్మ, కనపర్తి ప్రేమ్ చాట్ల అభి కోట అశోక్ ప్రశాంత్ కూరపాటి దినేష్కొండల నవీన్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## శుద్ధి చేసిన తాగునీటిని ప్రతి గడపకు అందించాలి

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్ మునుగోడు నియోజకవర్గానికి సరిపడా శుద్ధిచేసిన త్రాగునీరు అందించాలంటే లింగోటం నుండి 70 ఎంఎల్డి నీటిని తీసుకోవాలన్నారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రస్తుతం లింగోటం వద్ద 70 ఎం ఎల్ డి నీరు లభిస్తున్నప్పటికీ దేవరకొండ నియోజకవర్గం కూడా ఇక్కడినుండే తాగునీటి సరఫరా అవుతుంది.అయితే దేవరకొండ నియోజకవర్గానికి ప్రత్యేకంగా 50 ఎం ఎల్ డి నీటిని అందించే విధంగా నీటి శుద్ధి ప్లాంట్లను నిర్మిస్తేనే ఇది సాధ్యమవుతుందన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలో ప్రభుత్వ లెక్కల కంటే అత్యధికంగా జనాభా నివసిస్తున్నారని పెరిగిన జనాభాకు అనుగుణంగా ప్రస్తుతం మిషన్ భగీరథ నీరు సరిపోవడం లేదన్నారు.. చౌటుప్పల్ మున్సిపాలిటీ నారాయణపూర్ మండలాలకు ప్రతిరోజు సరిపడా శుద్ధి చేసిన తాగునీటి అందించాలంటే లింగోటం నుండి 70ఎమ్ ఎల్ డి నీటిని తీసుకోవాల్సి ఉంటుందన్నారు.కాంటురు రేఖల ప్రకారం లింగోటం నుండి అందించడం తప్ప వేరే ప్రత్యామ్నాయం లేదని అన్నారు. .ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన గురుదర బాధ్యతలు మిషన్ భగీరథ అధికారులు ఉన్నారన్న విషయాన్ని మర్చిపోవద్దన్నారు.. మిషన్ భగీరథ నీటి సరఫరా పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని.మిషన్ భగీరథ నీటి సరఫరా పై ఇప్పటినుండి ప్రతి నెల సమీక్ష నిర్వహిస్తామన్నారు.ఈ సమీక్ష సమావేశంలో అన్ని మండలాల ముఖ్య నాయకులతో పాటు ఈఈ భువనగిరి కరుణాకరన్, ఈఈ లక్ష్మీనారాయణ, ఈ ఈ శాంతి కుమారి, డిఈ లు దీన్ దయాల్, సంపత్ లు, ఏఈలు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరిన కొండబాల కోటేశ్వరరావు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుఖమ్మం జిల్లా టిఆర్ఎస్ సీనియర్ నేత కొండబాల కోటేశ్వర రావు తో పాటు భారీ సంఖ్యలో మాజీ ఎంపీటీసీలు సర్పంచులు గాంధీ భవన్ లో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆధ్వర్యం లో కాంగ్రెస్ పార్టీ లో చేరిన సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ కొండబాలది దశాబ్దాల ప్రజా జీవితం అనిప్రజల అవసరాలు తీర్చేందుకు చేయి చేయి కలిపి పని చేద్దాంఅన్నారు.అలాగేమాజీ ఎమ్మెల్యేగా టిడిపి జిల్లా అధ్యక్షునిగా సర్పంచి స్థాయి నుంచి మొదలుకొని ఎమ్మెల్యేగా దశాబ్దా కాలాలపాటు రాజకీయ అనుభవం కలిగిన కొండబాల కోటేశ్వరరావు కాంగ్రెస్ పార్టీలో చేరాలని నిర్ణయించుకోవడాన్ని హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నాను అని డిప్యూటీ సీఎం తెలిపారు. స్థానిక సంస్థలు సెంట్రల్ బ్యాంక్ చైర్మన్ గా టిఆర్ఎస్ హయాంలో కార్పొరేషన్ చైర్మన్ గా ఆయనకు చట్టసభలపై చక్కని అవగాహన ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. అందరం కలిసి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆదేశాలను ప్రజా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను ప్రజల వద్దకు తీసుకువెళ్దామని అన్నారు. ప్రజల అవసరాలు తెలుసుకొని తీర్చేందుకు చేయి చేయి కలిపి పని చేద్దామని డిప్యూటీ సీఎం అన్నారు.సొంత ఇంటికి వచ్చిన కొండబాలకు స్వాగతం: పిసిసి అధ్యక్షుడు మహేష్కుమార్ గౌడ్ మాట్లాడుతూ సొంత ఇంటికి తిరిగి వచ్చిన కొండబాల కోటేశ్వరరావుకు స్వాగతం తెలియజేస్తున్నానని వారి చేరికతో ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మరింత పుంజుకుంటుందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ నేపథ్యంలో తాను కూడా కాంగ్రెస్ పార్టీలో చేరి అభివృద్ధికి తన వంతు పాత్ర ఉండాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టు కొండబాల ప్రకటించారు. తనతో పాటు ప్రస్తుతం కొంతమంది వచ్చారని రాబోయే రోజుల్లో పెద్ద సంఖ్యలో ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీలో చేరుతారని కొండబాల తెలిపారు.

## జాతీయ ఓబీసీ 10వ మహాసభ వాల్ పోస్టర్లు ఆవిష్కరణ



ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండిఈ నెల 7వ తేదీన గోవాలో జరిగే అఖిల భారత జాతీయ ఓబీసీ 10వ మహాసభ వాల్ పోస్టర్లను వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం దుగ్గొండి మండలం గిర్నిబావి లో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి పెండ్యాల రాజు, వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పెండ్యాల రాజు మాట్లాడుతూ జనాభాలో 56 శాతం ఉన్న బీసీ కులాలకు జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలని కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ... ఈ నెల 7వ తేదీన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనన్న నేతృత్వంలో గోవా లో జరిగే అఖిల భారత ఓబీసీ 10వ సభలకు వరంగల్ జిల్లా వ్యాప్తంగా బీసీ వాదులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దుగ్గొండి మండల నాయకులు కడారి సురేష్ యాదవ్, కొత్తపల్లి శివ, బోనగిరి స్వామి ముదిరాజ్, కొలిపాక సుధాకర్,మద్దెల కొమురయ్య యాదవ్, ఆలేటి నాగరాజు, నాగెల్లి విజయ్ కుమార్, గాజుల భరత్, సాంబయ్య లు పాల్గొన్నారు.

## సమాజ సేవే మా ధ్యేయం.. నేతాజీ యూత్ క్లబ్



ప్రజా గొంతుక/మల్యాల మల్యాల మండలం ముత్యంపేట నేతాజీ యూత్ క్లబ్ తరఫున, ఇటీవల విదేశాల్లో తుదిశ్వాస విడిచిన గ్రామానికి చెందిన బూస అంజయ్య కుటుంబానికి సహాయంగా రూ. 5,000/- విరాళాన్ని అందించడం జరిగింది.విదేశాలలో తమ కుటుంబం కోసం శ్రమిస్తున్న సమయంలో అకాలంగా ఆయన మృత్యువాత పడటం విచారకరం. ఈ లోటును ఏదీ భర్తీ చేయలేకపోయినా, కుటుంబానికి ఓదార్పుగా మా వంతు బాధ్యతగా ఈ సహాయం అందించడమన్నది మా బాధ్యతగా భావిస్తున్నామన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# నేటినుండి ఐదు రోజులపాటు జిల్లాలో ప్రత్యేక శానిటేషన్ డ్రైడే నిర్వహణ జిల్లా కలెక్టర్



ప్రజాగొంతుక( మెదక్ ప్రతినిధి ఆగస్టు 4 )నేటి నుండి ఐదు రోజులపాటు జిల్లాలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాల ద్వారా డ్రై డే పటిష్టంగా అమలు కావాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులు ఆదేశించారు.సోమవారం ప్రజావాణి అనంతరం కలెక్టర్ వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకలెక్టరేట్ కార్యాలయ అధికారులు సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధి నిర్వహణలో జవాబుదారీతనంతో వ్యవహరిస్తూ ప్రజలకు పారదర్శక సేవలు అందించాలని, అన్ని శాఖల అధికారులు సిబ్బంది మూమెంట్ రిజిస్టర్ తప్పనిసరిగా మెయింటైన్ చేయాలని, సిబ్బంది సమయపాలనపై పటిష్ట నిఘా ఉంచాలన్నారు సమయపాలనగా విధులు నిర్వహించని వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పు అన్నారు, జిల్లాలో డెంగ్యూ మలేరియా దరిదాపులకు చేరకుండా ఐదు రోజులపాటు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి డ్రై డే సమర్థవంతంగా అమలు పరిచి ఇందులో భాగంగా ఇంటింటికి పంచాయతీ సెక్రెటరీ, ఆశ, ఏఎన్ఎం, హెల్త్ డిపార్ట్మెంట్ సమన్వయంతో నీరు నిల్వ ఉండకుండా చూడటం, ఆదిలోనే సీజనల్ జ్వరాలను గుర్తించి నివారణకు చర్యలు తీసుకోవడం,నట్లయితే దోమల లార్వాలను నిర్మూలించి సీజనల్ వ్యాధుల నుండి ప్రజలను రక్షించేందుకు వైద్య ఆరోగ్య శాఖ యంత్రాంగం చర్యలు చేపట్టాలన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూల్స్ ను మండల ప్రత్యేక అధికారులు సందర్శించి మధ్యాహ్న భోజన పథకం అమలు, పాఠశాల నిర్వహణ తీరును ప్రత్యక్ష పర్యవేక్షణ ద్వారా తెలుసుకొని నివేదికలు అందజేయాలన్నారు. విద్యా విభాగం ద్వారా అన్ని ప్రభుత్వ సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత లో భాగంగా భోజనానికి ముందు సబ్బుతో చేతులు కడుక్కోవడం పిల్లలకు అలవాటుగా మారాలని ఆ దిశగా విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. తద్వారా టైఫాయిడ్ జ్వరాల బారిన పడకుండా పిల్లలను రక్షించవచ్చు అన్నారు. ముఖ్య అతిథుల సమావేశాలు నిర్వహించినప్పుడు ఆయా శాఖల సమగ్ర సమాచారం సిద్ధంగా ఉండాలన్నారు, కలెక్టరేట్ కార్యాలయ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వ్యక్తిగతంగా ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించినట్లయితే రోడ్డు ప్రమాదాల బారి నుండి రక్షించుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ , డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, కలెక్టరేట్ ఏవో యూనస్, సంబంధిత ఇతర జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# భారతీయ జనతా పార్టీ నూతన కార్యాలయ ప్రారంభం

ప్రజా గొంతుక న్యూస్ నల్లబెల్లినర్సంపేట నియోజకవర్గం నల్లబెల్లి మండల అధ్యక్షులు తడుక వినయ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన భారతీయ జనతా పార్టీ నూతన పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జాతీయ కౌన్సిల్ మెంబర్ శ్రీ గరికపాటి మోహన్ రావు ,మాజీ పార్లమెంట్ సభ్యులు అజ్మీరా సీతారాం నాయక్ ,జిల్లా అధ్యక్షులు గంటా రవి కుమార్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి డాఎం గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పాల్గొని జెండా ఆవిష్కరణ చేసి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారుఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మండల ప్రభారి నాంపల్లి శ్రీనివాస్ గారు, జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీరా శ్రీను గారు,జిల్లా కార్యదర్శి తడుక అశోక్ గారు,పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రాంచందర్ రెడ్డి గారు,జిల్లా కౌన్సిల్ మెంబర్ బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి గారు,మండల సీనియర్ నాయకులు,మండల ముఖ్య నాయకులు,మండల ప్రధాన కార్యదర్శులు,మండల కమిటీ సభ్యులు,వివిధ మోర్చాల నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు%ా.



# నేటికలెక్టరేట్ఎదుట ధర్నాను విజయవంతం చేయండి.

మద్దూరు::(ప్రజగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) ఆగస్ట్:04:విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పరిస్కారం కోసం నేడు సిద్దిపేట కలెక్టరేట్ వద్ద నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ(యూ.ఎస్.పీ.సీ)నాయకులు చంద్ర భాను, చంద్రా రెడ్డి, నర్సింలు,మల్లేశం,లు కోరారు. మంగళవారం 5వ తారీకున జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయ ఆవరణంలో ధర్నాకు సంబంధించిన కరపత్రాలను ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ జిల్లా మండల నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా బాకీ చంద్ర భాను మాట్లాడుతు, ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఉపాధ్యాయ సంఘాల పోరాటకమిటీ (యూ.ఎస్.పి.సి) ఆధ్వర్యంలో నేడు సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నాలో ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని, పీఆర్సీని ప్రకటించి అమలు చేయాలన్నారు. పెండింగ్ డీఏ లను వెంటనే చెల్లించాలని, సీపీఎస్ ను రద్దుచేసి, ఓపీఎస్ ను అమలు చేయాలని, 317 జీఓ వల్ల నష్టపోయిన ఉపాధ్యాయులందరిని వారివారి సొంత జిల్లాలకు పంపించాలని, ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయులందరికీ పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని, ఉపాధ్యాయుల సర్దుబాటు జీఓ 25 ను సవరించాలని, సమగ్ర శిక్ష ఉద్యోగుల 29 రోజుల సమ్మె కాలపు జీతాన్ని వెంటనే చెల్లించాలన్నారు. టైం స్కేల్ ఇవ్వాలని, వివిధ గురుకులాల్లో విధులు నిర్వహిస్తున్న గెస్ట్, పార్ట్ టైం అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయులకు కనీస వేతనం ఇవ్వాలని, నూతన జిల్లాలకు డీఈఓ పోస్టులను, ప్రతి రెవెన్యూ డివిజన్ కు డిప్యూటీ ఈఓ, నూతన మండలాలకు ఎంఈఓ పోస్టులను మంజూరు చేసి, ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు రూల్స్ నీ రూపొందించి, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయలని డిమాండ్ చేశారూ. ఈ సమావేశంలో యు.ఎస్.పి.సి భాగస్వామ్య సంఘాల బాధ్యులు రఘ్పుత్,శిరీష, సంపత్ కుమార్, రవి,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల ధరలపై అధికారుల సమీక్ష





గండీడ్ ఆగస్టు 4 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లాగండీడ్ మండలంలో ఇందిరమ్మ హౌసింగ్ పథకం కింద నిర్మాణంలో ఉన్న ఇండ్ల ధరలపై నియంత్రణ అవసరమై, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎంపిడిఓ హరిశ్చంద్ర రెడ్డి, ఎం ఆర్ ఓ మల్లిఖార్జున రావు, ఇందిరమ్మ ఇండ్ల ఏఈ రవి , పంచాయతీ కార్యదర్శి వెంకట్రాములు, భవన నిర్మాణ సంఘం అధ్యక్షులు గుముడాల చెన్నప్ప, ఇందిరమ్మ ఇండ్ల గుత్తేదారులు మరియు సెంట్రింగ్ మేస్త్రిలు తాపీ మెస్త్రీలు పాల్గొన్నారుఇండ్ల నిర్మాణంలో కొన్ని చోట్ల అధిక ధరలు వసూలు అవుతున్నట్టు లబ్ధిదారుల నుంచి ఫిర్యాదులు రావడంతో, ఖర్చులపై పారదర్శకత, నాణ్యతా ప్రమాణాలపై చర్చ జరిగింది. ప్రతి లబ్ధిదారుడికి న్యాయమైన ధరలో, నాణ్యమైన ఇల్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అధికారులు స్పష్టం చేశారతాపీ మెస్త్రీలతో చర్చించి, వాస్తవిక ధరలపై మార్గదర్శకాలు రూపొందించేందుకు చర్యలు ప్రారంభించారు. త్వరలో మండల స్థాయిలో ధరల నియంత్రణ కమిటీ ఏర్పాటు చేసి, అమలు పర్యవేక్షించనున్నారు.

# సైబర్ నేరగాళ్ల వలలో విద్యావంతులే అధికం.



ప్రజాగొంతుక( మెదక్ ప్రతినిధి ఆగస్టు 4)సోమవారం రోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్ మాట్లాడుతూ డిజిటల్ యుగంలో ఇంటర్నెట్ వినియోగం విస్తృతంగా పెరుగుతున్న కొద్దీ సైబర్ నేరలు కూడా వేగంగా పెరుగుతున్నాయని జిల్లా ఎస్పీ అన్నారు.ఆశ, భయము, మానవ తప్పిదం వల్లే సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని అన్నారు.బ్యాంకు అధికారులమని ఫోన్ చేస్తే నమ్మవద్దని, మీకు ఏమైనా అనుమానం ఉంటే సంబంధిత బ్యాంకు అధికారులను సంప్రదించలన్నారు.అదేవిధంగా ప్రజలు సామాజిక మాధ్యమాలలో కనిపించే లోన్ అప్లికేషన్ ద్వారా లోన్లు తీసుకోవద్దని హెచ్చరించారు. గుర్తు తెలియని వ్యక్తులు ఎవరైనా కాల్ చేసి లోన్ ఇస్తామని చెప్తే నమ్మి మోసపోవద్దని, మీ వ్యక్తిగత వివరాలను ఎవరికి చెప్పకుండా ఉండాలన్నారు.మనకు జాబ్ ఇచ్చేవారు మనకు డబ్బులు ఇస్తారు కానీ మనల్ని డబ్బులు ఎందుకు అడుగుతారు అనే విశషయాన్ని గమనించి జాగ్రత్తగా ఉండాలన్నారు.కళ బృందం ద్వారా కాలేజ్ లలో, గ్రామాలలో ఎన్నో అవగాహనా కార్యక్రమలు చేపడుతున్నామని అన్నారు.ప్రతి ఒక్కరు సైబర్ నేరల పైన అవగాహనా కలిగి ఉండాలన్నారు.సైబర్ నేరగళ్ల వలలో విద్యావంతులే అధికంగా మోసపోతుండడం బాధాకరమని అన్నారు.ప్రతి ఒక్కరూ అవగాహన అప్రమత్తతే ముఖ్యమని అన్నారుఇపుడు సమాజంలో మల్టిలెవెల్ మార్కెటింగ్ ఫ్రాడ్స్, ఇన్వేస్ట్మెంట్ ఫ్రాడ్స్, జాబ్ ఫ్రాడ్స్, లోన్ యాప్ ఫ్రాడ్స్, ఏపీకే లింక్స్ ద్వారా జరిగే ఫ్రాడ్స్, ఎక్కువగా జరుగుతున్నాయాని అన్నారు.ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు.



# పొత్కపల్లిలో బస్సు కు దారేది?

## ఇరుకుదారితో అవస్థలు పడుతున్న వాహనదారులు

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం"తాళం వేసితిని కానీ గొళ్ళెం మరిచితిని" అన్న సామెత తరహాలో పొత్కపల్లిలో రోడ్డు అయితే వేశారు గాని ట్రాఫిక్ అవస్థలు పట్టించుకోకుండా వదిలేశారు. గుంపుల- సుల్తానాబాద్ రోడ్డుతో ప్రయాణికులకు రహదారి సౌకర్యం మెరుగుపడినప్పటికి పొత్కపల్లి రైల్వే స్టేషన్ గేట్ల వద్ద మాత్రం ఇక్కట్లు తప్పడం లేదు. పొత్కపల్లి గ్రామంలో పోలీస్ స్టేషన్ నుండి బ్యాంకు వరకు గల సుమారు కిలోమీటర్ దూరంలో రెండు రైల్వే గేట్లు ఉన్నాయి. అంగడి ప్రాంతం నుండి బ్యాంకు వరకు గల రహదారి ఎప్పుడు చూసినా క్రిక్కిరిసిపోయి ఉంటుంది. ఈ రహదారికి ఇరువైపులా అనేక షాపులు, సహకార బ్యాంకు, వాణిజ్య బ్యాంకు మరియు పాఠశాలలు ఉన్నాయి. ప్రజలు తమ అవసరాల నిమిత్తం నిత్యం ఈ రైల్వే గేట్లను దాటుతుంటారు. బస్సులు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు, పాదచారులతో ఎప్పుడు చూసినా ఇక్కడ రోడ్డుపై రద్దీగా ఉంటుంది. రైళ్ల రాకపోకల సందర్భంలో గేట్లు వేసినప్పుడు వాహనాలు బారులు తీరి ట్రాఫిక్ అస్తవ్యస్తంగా మారుతుంది. బస్సులు ఎదురెదురు పడిన సందర్భంలో ఎవరో ఒకరు రివర్స్ గేర్ వేయాల్సిందే. దానికి తోడు షాపుల ముందు క్రమశిక్షణ లేని ద్విచక్ర వాహనాల పార్కింగ్ అనేక మందిని ఇక్కట్లకు గురిచేస్తుంది. రైల్వే గేట్ల కారణంగా వాహనాలు నిలిపివేయాల్సిన పరిస్థితిలో, రోడ్డు వెడల్పు లేని కారణంగా ఎదురెదురు వాహనాలకు ఇబ్బందికరంగా మారుతుంది. ఇటీవల నూతనంగా రోడ్డు వేసిన సందర్భంలో ఇక్కడ వెడల్పుగా సైడ్ బర్మలతో వాహనాల నిలుపుదలకు అనువుగా రోడ్డును నిర్మించవలసి ఉండగా, విస్మరించిన కారణంగా ఇరుకు రోడ్డు రవాణా వాహనదారులకు శాపంగా మారింది. ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు మేల్కొని రైల్వే గేటుకు ఇరువైపులా కిలోమీటర్ దూరంలో వాహన దారులకు అనువుగా రోడ్డును వెడల్పు చేసి ట్రాఫిక్ కష్టాలను తొలగించవలసిందిగా ప్రజలు కోరుతున్నారు. అంతేకాకుండా గ్రామంలో రెండు రైల్వే గేట్లను నిర్మించిన రైల్వే అధికారులు సమీపంలో ఒక అండర్ పాస్ ను సైతం నిర్మిస్తే ట్రాఫిక్ కష్టాలు తొలగిపోతాయి . స్థానిక నాయకులు, రైల్వే అధికారులు మరియు కేంద్ర ప్రభుత్వ పెద్దలపై ఒత్తిడి చేసి గ్రామస్తులకు అనువుగా రైల్వే స్టేషన్ సమీపంలో అండర్ పాస్ నిర్మాణానికి కృషి చేసి విజయం సాధించాలని ప్రజలు కోరుతున్నారు.



# 16 ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా ఎస్.పి. డి.వి. శ్రీనివాస రావు ఐ.పి.ఎస్.

ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి ఆగస్టు 4)సోమవారం రోజు మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి. శ్రీ.డి.వి. శ్రీనివాస రావు ఐ.పి.ఎస్. ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది. ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్.పి.శ్రీ. డి. వి. శ్రీనివాస రావు ఐ.పి.ఎస్. తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు.

# బిసి రిజర్వ్ 42% రిజర్వేషన్లు అమలుపరుస్తూ రాష్ట్రవ్యాప్తంగా సహకార ఎన్నికల త్వరలో జరపాలి



ప్రజా గొంతుక భీమారం మండలం ప్రతినిధి : మంచిర్యాల జిల్లా కేంద్రం కలెక్టర్ కార్యాలయం లో తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకంవృత్తిదారుల దారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ మాట్లాడుతూ నూతన జిల్లాలు ఏర్పడిన తర్వాత సహకార సంఘాలను త్వరగా ఏర్పాటు చేయాలని, సహకార సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం వెంటనే నూతన జిల్లాలను విభజించి ఎన్నికలు జరపాలని పాడి పశువులు గొర్రెలు మేకలను అడవిలో మేపుకొనుటకు హక్కుని కల్పించాలని ప్రమాదవశాత్తు మరణించిన జీవాలకు గొర్రెలకు మేకలకు నష్టపరిహారం ఇవ్వాలని చదువుకున్న యువతి యువకులకు పశుసంవర్ధక శాఖలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని పాల ఉత్పత్తి అభివృద్ధి చెందడానికి మినీ పాల డైరీలకు 80% సబ్సిడీ ఇవ్వాలని 50దాటిన వృద్ధులకి 5000 రూపాయల పించన్ ఇవ్వాలని ప్రమాదవశాత్తు మరణించిన గొర్రెల మేకలకు నష్టపరిహారం అందించాలని బిసి 42% ఉన్న రిజర్వేషన్లు ఉద్యోగాలు విద్య రాజకీయ రంగంలో కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి బిసి రిజర్వేషన్ను అమలుపరచాలని అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టర్లకు ఈరోజు వినతి పత్రాలు ఇస్తున్నామని అన్నారు తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు చేగొండ రాజన్న యాదవ్ యాదవ యాదవ సంఘం రాష్ట్ర నాయకులు గడ్డం సతీష్ యాదవ్ మందమరి మండలం అధ్యక్షులు గడ్డం రవీందర్ యాదవ్ ఉపాధ్యక్షులు సంజన వేణి మలేష్ యాదవ్ జిల్లా మహిళా నాయకురాలు అరిగెల పద్మా యాదవ్ నాయకులు మంచిర్యాల్ నియోజకవర్గ అధ్యక్షులు మారం రఘు యాదవ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం 05 ఆగస్టు 2025



## విద్యార్థుల కోసం అకాడమిక్ రంగాభివృద్ధికి కృషి

ప్రజా గొంతుక న్యూస్ ఆగస్టు 4/ భద్రాద్రి కొత్తగూడెం : మండల విద్యాశాఖ అధికారి డాక్టర్ ప్రభు దయాల్ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. ఈ క్రమంలో ఆయన సోమవారం చిట్టి రామవరం తండా మరియు నేతాజీ రామవరంలోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్శనలో ఆయన మధ్యాహ్న భోజనం సిద్ధం చేసే విధానాలు, విద్యార్థుల హాజరు, మరియు పాఠశాల పరిసరాల పరిశుభ్రతను దగ్గరగా పరిశీలించారు.డాక్టర్ ప్రభు దయాల్ మాట్లాడుతూ, "విద్యార్థులే మనకు వీఐపీలు. వారికి గుణాత్మక విద్యను అందించడంతో పాటు, ఉన్నత వ్యక్తిత్వాలను పొందేలా పాఠశాలలు కృషి చేయాలి," అని పేర్కొన్నారు. పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడంతో పాటు, విద్యార్థులకు అత్యుత్తమ విద్యా వాతావరణం కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. తనదైన శైలిలో అకాడమిక్ రంగాభివృద్ధికి చేస్తున్న ఈ కృషి పాఠశాలల్లో విద్యా నాణ్యతను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుందని విద్యాశాఖ అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.



## ప్రైవేట్ పాఠశాల పై చర్యలు తీసుకోవాలని అదరపు కలెక్టర్ కి వినతి పత్రం..

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంభారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో కమాన్పూర్ మండలంలోని లిటిల్ మోడల్ ప్రైవేట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్ల సందీప్, జిల్లాల ప్రశాంత్ లు మాట్లాడుతూ,, కమాన్పూర్ మండలంలోని లిటిల్ మోడల్ స్కూల్ పాఠశాల నిర్మాణ పనులు పూర్తికాకుండానే విద్యాబోధన నిర్వహిస్తున్నారు దీనివల్ల అక్కడ చదివే విద్యార్థులకు ఈ వర్షాకాల నేపథ్యంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది అంతేకాకుండా ఎడతెరిగని వర్షాలు పడితే ఇప్పుడే నిర్మిస్తున్నటువంటి భవన తరగతి గదులు కూలిపోయే అవకాశం ఉంది. దాంతో విద్యార్థులు సతమతమయ్యే పరిస్థితులు ఏర్పడతాయి అలాగే ఈ పాఠశాల లో నిబంధనలకు విరుద్ధంగా రెండున్నర సంవత్సరాల పిల్లలను అడ్మిషన్ చేసుకుంటున్నారు. కనీసం పిల్లలను చూసుకోవడం కోసం కేర్ టేకర్స్ ను కూడా నియమించకుండ ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతున్నారు. కావున ఈ లిటిల్ మోడల్ స్కూల్ ప్రైవేట్ పాఠశాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఎలాంటి స్పందన లేకపోవడం వల్ల మీ దృష్టికి తీసుకురావడం జరిగింది.కావున వెంటనే ఈ పాఠశాల పై విచారణ జరిపి పాఠశాల యాజమన్యం పై మరియు విద్యాశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని సంబంధిత అధికారులను హెచ్చరించారు.

## వీర్ కుమార్ దశదినకర్మకు హాజరైన ఉద్యమకారులు

హైదరాబాద్ ఆగస్టు 4 ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ ఉద్యమ నాయకురాలు కరీంనగర్ జిల్లాకు చెందినటి యు జేఏసీ నాయకురాలు ఎలుగు కవిత భర్త కీ.శే. వీర్ కుమార్ ఇటీవల అనారోగ్య కారణాల వల్ల మృతి చెందడంతో వారి దశదినకర్మకు సోమవారం హైదరాబాదు నుండి టి యు జేఏసీ.రాష్ట్ర కమిటీ అధ్యక్షులు తుమ్మల ప్రపోల రామ్ రెడ్డి ప్రధాన కార్యదర్శి చంద్రన్న ప్రసాద్. కరీంనగర్ జిల్లాకు



చెందిన టీజేఏసీ నాయకులు మార్వాడి సుదర్శన్ టి యు ఎఫ్ నాయకులు కనకం కుమారస్వామి ఐల ప్రసన్న తదితరులు దశదినకర్మకు హాజరై చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఉద్యమ నాయకులు మాట్లాడుతూ ఉద్యమ నాయకురాలు కవితకు మనోధైర్యం చెప్పి ఉద్యమకారులు మీ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటారని వారు అన్నారు.



## ఫలహారం బండి,తొట్టెల ఊరేగింపులో హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ ఆగస్టు 04 ( ప్రజా గొంతుక )శ్రావణ మాస బోనాల పండుగ సందర్భంగా సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి ఇందిరా నగర్ లోని శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి దేవాలయలలో తొట్టెల ఊరేగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని అనంతరం నిర్వహించిన ఫలహారం బండి కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలు ఎల్లప్పుడు సుఖ: సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని కోరిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కొలన్ క్రిష్ణ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి,కొలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ కొలన్ జీవన్ రెడ్డి, హరియ నాయక్ , రాంచందర్ నాయక్ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల ఉత్సవం

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం ఆగస్టు 4 ప్రజా గొంతుక (గాజుల ప్రభాకర్) గొల్లపెల్లి మండలం కొసనపల్లి మరియు రంగధామునిపల్లిగ్రామ లో అంగన్వాడి సెంటర్లో తల్లిపాల ఉత్సవ కార్యక్రమం నిర్వహించారు.సూపర్వైజర్ జానకి మాట్లాడుతూ బిడ్డలకు శ్రేష్టకరము బాలింత తల్లులు ఆరోగ్యకరమైన తిండి పదార్థాలను తీసుకోవాలని దానివలన పిల్లలు ఆరోగ్యవంతంగా ఉంటారని వెల్లడించారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జమున,పంచాయతీ సెక్రెటరీ స్రవంతి,అంగన్వాడి టీచర్ రమ,టీచర్ జి రాజేశ్వరి, ఏఎన్ఎం చిలకమ్మా ఆశ వర్కర్ రమ పిల్లల తల్లులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు



## ఇందిరమ్మ ఇండ్లను సందర్శించిన కాంగ్రెస్ నాయకులు..

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంఓదెల మండలం గుంపుల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి ఇందిరమ్మ ఇండ్లు కట్టుకుంటున్న లబ్ధిదారులను కలిసి ఇళ్లను సందర్శించి వాటిని తొందరగా కట్టుకొని ప్రభుత్వం నుండి పొందాల్సిన 5లక్షల రూపాయల సహాయాన్ని పొందాలని సూచించారు. ఇళ్ల నిర్మాణం లో ఏమైనా ఇబ్బందులు ఉంటే మా నాయకుల దృష్టికి తీసుకు వస్తే వారు ఎమ్మెల్యే విజయరమణా రావు తో మాట్లాడి మీకు కావలసిన సహాయాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా అందర్ని సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లని సూచించారు.



## దాతృత్వం చాటిన బడుగులక్ష్మయ్య.

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):మర్రిగూడ మండలంలోని భీమనపల్లి గ్రామానికి చెందిన దోమల జంగయ్య ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. ఈయన తెలుగుదేశం పార్టీలో 1983లో చేరి నల్లగొండ జిల్లాల్లో మర్రిగూడ మండలంలో తెలుగుదేశం పార్టీకి ఎంతో కృషి చేసిన వ్యక్తి దోమల జంగయ్యది, ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న మునుగోడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మాజీ ఇంచార్జి,బడుగు లక్ష్మయ్య ,దామర భీమనపల్లి గ్రామానికి చేరుకొని, రాష్ట్ర నాయకులు కొలను వేణుగోపాల్ రెడ్డి,శ్రీపతి రామ్ రెడ్డి,తక్షణమే స్పందించి వారి కుటుంబ సభ్యులతో రెండు నిమిషాలు మౌనం పాటించి వారిని ఓదార్చడం జరిగింది. అదేవిధంగా మర్రిగూడ మండలంలో తెలుగుదేశం పార్టీ రానున్న స్థానిక ఎలక్షన్లో 18 గ్రామపంచాయతీలో మర్రిగూడ మండలంలో తెలుగుదేశం పార్టీ అత్యధిక స్థానంలో జడ్పీటీసీలు ఎంపీటీసీలు గెలవడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు శ్రీపతి రామ్ రెడ్డి, కొలను వేణుగోపాల్ రెడ్డి , ఎండి షరీఫ్ చండూరు మండల అధ్యక్షులు, నాంపల్లి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పార్వతమ్మ, చౌటుప్పల్ మున్సిపాలిటీ అధ్యక్షులు జంగయ్య గౌడ్, గట్టుప్పల్ అధ్యక్షుడు గడ్డం కృష్ణయ్య, సుబ్బారావు నారాయణపురం మండల అధ్యక్షులు, గట్టుప్పల్ కార్యదర్శి పాషా, మునుగోడు అధ్యక్షులు, వీరమల్ల అశోక్ గౌడ్,పుప్పాల యాదయ్య, మర్రిగూడ మండల తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు పోలే మల్లయ్య వీరమల్ల మల్లేష్, కాసర్ల అంజయ్య, దేవరకొండ సత్తయ్య, గునుగంటి శ్రీరాములు, చిన్న తదితరులు పాల్గొన్నారు .



## బంగారు పతకం సాధించిన సింబాకు సిపి అభినందనలు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంవరంగల్ జిల్లా మమునూరు పిటిసిలో జరిగిన తెలంగాణ రాష్ట్ర రెండవ పోలీస్ డ్యూటీ మీట్ లో కాళేశ్వరం జోన్ నుండి నార్కోటిక్ డాగ్ విభాగం పోటీలో పాల్గొనీ గంజాయి, మత్తు పదార్థాలను గుర్తించడం లో పోలీసు జాగిలం సింబా, డాగ్ హ్యాండ్లర్ ఏ ఆర్ హెడ్ కానిస్టేబుల్ ఎం. వేణుగోపాల్ కృష్ణ గోల్డ్ మెడల్ సాధించడం జరిగింది. అదేవిదంగా రాష్ట్ర స్థాయిలో ఉత్తమ పోలీస్ డాగ్ గా "సింబా" ఎంపిక కావడం జరిగింది. సోమవారం రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా తమ కార్యాలయం లో నార్కోటిక్ డాగ్ సింబా, డాగ్ హాండ్లర్ ను అభినందనచడం జరిగింది. 2026 సంవత్సరం ఫిబ్రవరిలో పూణేలో జరిగే నేషనల్ పోలీసు డ్యూటీ మీట్ లో పాల్గొని మరిన్ని పతకాలు సాధించాలని తెలంగాణ రాష్ట్రానికి, రామగుండం పోలీస్ కమీషనరేట్ కి మంచి పేరు తీసుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి ఏ. భాస్కర్ ఐపీఎస్., పెద్దపల్లి డిసిపి పి. కరుణాకర్, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్ ఏ ఆర్ ఏ సి పి ప్రతాప్, ఆర్ ఐ లు దామోదర్, శ్రీనివాస్, వామనమూర్తి సంపత్, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## పాలకుల విధానాలతో దివాలా తీస్తున్న రైతాంగం



శేరిలింగంపల్లి ప్రతినిధి, ఆగష్టు 04 (ప్రజాగొంతుక) : ప్రభుత్వాల విధానాలతో వాస్తవ సాగుదారులైన రైతులకు ఉత్పత్తి ఖర్చులు పెరిగి పండిన పంటకు కనీస మద్దతు ధర రాక అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, వ్యవసాయాన్ని వీడి కూలీలుగా కార్మికులుగా మారుతున్నారని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గదాగోని రవి అన్నారు. రైతుల వ్యవసాయ రక్షణకు బలమైన ఉద్యమాలే ఏకైక శరణ్యమని ఆ దిశలో రాజకీయాల కతీతంగా రైతాంగాన్ని ఐక్యపరచాలని పిలుపునిచ్చారు. సోమవారం ఎంసిపిఐ(యు)గ్రేటర్ హైదరాబాద్ కమిటీ ఆధ్వర్యంలో వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు మాజీ ఎమ్మెల్యే అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవాల్లో భాగంగా రైతాంగ ఉద్యమాలు ఓంకార్ పాత్ర అనే అంశంపై పార్టీ కార్యాలయం ముజఫర్ అహమ్మద్ నగర్ లో మియాపూర్ డివిజన్ కమిటీ కార్యదర్శి ఇస్లావత్ దశరథ్ నాయక్ అధ్యక్షతన జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన యం సిపీఐ (యు)రాష్ట్ర కార్యదర్శి గదాగోని రవి మాట్లాడుతూ అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ తన జీవితాన్ని తాడిత పీడిత ప్రజల విముక్తి కోసం త్యాగం చేశారని, దున్నేవాడికే భూమి కావాలని, వేల ఎకరాల భూములను పేదలకు దక్కేలా కృషి చేశారని, ఆదివాసి గిరిజనులకు 1/70, పిసా చట్టాలను, రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూల్ ను తూచా తప్పకుండా అమలు చేయాలని పోడు రైతులందరికీ హక్కులు కల్పించాలని, తునికాకు గిట్టుబాటు రేట్లు ఇవ్వాలని అనేక నిర్బంధాలను తట్టుకొని భూస్వాములకు పాలకులకు వ్యతిరేకంగా పోరాడి అనేక విజయాలు సాధించిన గొప్ప వ్యక్తి అని నర్సంపేట నుంచి అసెంబ్లీకి శాసనసభ్యుడిగా ఐదు దఫాలుగా తిరుగులేని మెజారిటీతో ఎన్నికై చట్టసభలను కష్టజీవుల సమస్యల పరిష్కారానికి ప్రశ్నించే గొంతుకగా అసెంబ్లీ టైగర్ గా నిలిచాడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రేటర్ హైదరాబాద్ సహాయ కార్యదర్శి తుడుం అనిల్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కుంభం సుకన్య, వి తుకారాం నాయక్, రాష్ట్ర కమిటీ సభ్యులు తాండ్ర కళావతి, అంగడి పుష్ప, గ్రేటర్ నాయకులు దేవనూర్ లక్ష్మి, డివిజన్ నాయకులు వల్లేవు అనిత, దేవనూర్ నర్సింహా, జి శివాని, యం డి సుల్తానా బేగం, యం డి రజియా బేగం, తెలంగాణ అంబేద్కర్ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు లాలయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఢిల్లీకి తరలిన కాంగ్రెస్ నాయకులు

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడికి తలపెట్టిన ధర్నా కార్యక్రమనికి కాంగ్రెస్ నాయకులు , తెలంగాణ ఉద్యమకారుడు , పెద్దపెల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ నాయకులు ఉద్యమకారులు తరలి వెళ్లారు. ట్రైన్ లో కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ని మర్యాదపూర్వకంగా కలిసి తెలంగాణ ఉద్యమకారుల సమస్యలు మరియు రానున్న స్థానిక సంస్థల ఎన్నికలో ఉద్యమకారులకు తగిన ప్రాధాన్యత నివ్వాలని కోరారుఈ కార్యక్రమంలో జంగం కోమరయ్య ,కందుల సదాశివ, ఢిల్లీ శంకర్, తదూరి శ్రీమాన్ , అల్లం సతీష్,వీరుల చందు , సదయ్య, సమయ్య తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులు ప్రతిభ పోటీలలో పాల్గొనడం ద్వారా విద్యార్థుల్లో చైతన్యం కలుగుతుంది..

జోగులాంబ గద్వాల జిల్లా అతనిది ఆగస్టు 3 (ప్రజా గొంతుక ):స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రజానాట్యమండలి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దేశభక్తిని చాటుదాం అనే కార్యక్రమం ద్వారా జిల్లాలోని విద్యార్థిని విద్యార్థులకు ప్రతిభా పోటీలు నిర్వహిస్తున్నారు.ప్రతిభ పోటీల కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని జిల్లా కలెక్టర్ సోమవారం తమ ఛాంబర్ లో ఆవిష్కరించి మాట్లాడారు. చదువుతో పాటు విద్యార్థులు ఒత్తిడిని జయించేందుకు ఆసక్తికరమైన ప్రతిభ పోటీలను నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని,విద్యార్థులు ప్రతిభా పోటీల్లో పాల్గొని విజయం సాధించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఈనెల 6, 7 తేదీలలో ఉన్నత పాఠశాలల విద్యార్థులకు చిత్రలేఖనం,పాటలు, వ్యాసరచన,ఉపన్యాసం,5,8 తేదీలలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఉపన్యాస,పాటల పోటీలను నిర్వహిస్తున్నట్లు ప్రజానాట్య మండలి నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ ఆశన్న,జిల్లా నాయకులు తిమ్మప్ప,నరసింహ, అభిరామ్,ప్రవీణ్,ఎలీషా,రాజేష్ పాల్గొన్నారు.

## ప్రజావాణిలో పాల్గొన్న జగదీశ్వర్ గౌడ్



శేరిలింగంపల్లి ప్రతినిధి, ఆగష్టు 04 (ప్రజాగొంతుక) : తెలంగాణలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం ఏ.రేవంత్ రెడ్డి దిశనిర్ధేశంలో అధికారులు అభివృద్ధి, సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. సోమవారం హాఫీజ్ పెట్ లో ఉన్న జలమండలి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జగదీశ్వర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో తమ దృష్టికి ప్రజలు తీసుకువచ్చిన మంజీర పైప్ లైన్ అండర్ గ్రౌండ్ డ్రైనేజ పైప్ లైన్ పనులపై జీఎం,డిజిఎం ఇతర అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు.

## గూడెం మలుపుల్లో జర జాగ్రత్త



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంసుల్తానాబాద్–జమ్మికుంట రహదారిలో, ఇందుర్తి నుండి గూడెం వెళ్లే దారి ప్రయాణికులకు సవాలుగా మారింది. పచ్చదనం కోసం రోడ్డుకు ఇరువైపులా పెంచిన చెట్లే వాహనదారుల పాలిట సింహ స్వప్నాలుగా మారి వారి డ్రైవింగ్ నైపుణ్యానికి పరీక్ష పెడుతున్నాయి. ఏపుగా ఎదిగిన పచ్చని చెట్ల కారణంగా మూల మలుపుల వద్ద ఎదురెదురు వాహనాలకు దారి కనపడక ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ సింగిల్ రోడ్డుపై వేగంగా వాహనాలు ఆదమరిచి ప్రయాణిస్తే అంతే సంగతులు. ఈ మార్గంలో ఇటీవల రెండు వాహనాలు ఎదురుగా ప్రయాణిస్తూ ఢీకొన్న కారణంగా ఇరువురు వ్యక్తులకు గాయాలై ఒకరి పరిస్థితి విషమంగా మారింది. చిత్తడి చెట్ల కారణంగా రోడ్డుపై దారి కనపడక ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఇప్పటికైనా అధికారులు మేల్కొని మూల మలుపుల వద్ద వేగాన్ని నియంత్రించేలా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు వాహన చోదకుల దృష్టికి ఆటంకంగా మారిన పచ్చదనాన్ని కొంత మేరకు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. ఈ మార్గంలో బస్సు లాంటి భారీ వాహనాలు సైతం ప్రయాణిస్తున్నందున భవిష్యత్తులో భారీ ప్రమాదాలను నివారించాలంటే రోడ్లపై చిత్తడిగా పెరిగిన చెట్లలో కొంత భాగాన్ని తొలగిస్తూ అవసరమైన చోట్ల వేగనిరోధకాలను సైతం అమర్చాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## అర్జీల పరిష్కారం సత్వరమే పూర్తి చేయాలి... అదనపు కలెక్టర్ డి.వేణు



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంఅర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా లిఅదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. పెద్దపల్లి పట్టణానికి చెందిన పర్వీన్ తన భర్త కుద్భోద్దీన్ కు ఇటీవలే ప్రమాదం జరిగి కాలు తీసివేయడం జరిగిందని, తమకు కుటుంబ పోషణ కష్టంగా ఉందని , సుల్తానాబాద్ పట్టణంలోని ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాల (మహిళలు) లో వాచ్మెన్ ఖాళీగా ఉందని అట్టి అవుట్సోర్సింగ్ నౌకరి తనకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా వారధి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. కాల్వ శ్రీరాంపూర్ మండలం పోచమ్మ కాలనీ కు చెందిన జి.రమేష్ తనకు దివ్యాంగుల పెన్షన్ మంజూరు చేయాలను కోరుతూ దరఖాస్తు చేసుకోగా పి.డి. డి.ఆర్.డి.ఏ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. నంది మేడారం గోపాల్ రావు పేట గ్రామాలకు చెందిన రైతులు గోలివాడ నుండి గోపాలరావు పేట వరకు ఉన్న రోడ్డు పనులు మధ్యలోనే ఆగిపోయాయని, వాటిని పూర్తి చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ ధర్మారం కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చిన కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ ఆగస్టు 03 ( ప్రజా గొంతుక )మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆద్వర్యంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరిని కలిసి కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ఎండోన్మెంట్ ల్యాండ్స్ , కమ్యూనిటీ హాల్స్, బాచుపల్లి లోని కౌసల్య కాలనీ లో ల్యాండ్ కబ్జా,గాజులరామరం లోని టీఎస్ఐఐసీ ల్యాండ్స్ , దుండిగల్ మున్సిపాలిటీ, బహదూర్ పల్లి,డి. పోచంపల్లి, కైసర్ నగర్, నిజాంపేట్, బాచుపల్లి డబల్ బెడ్ రూమ్స్ లలో అంగన్వాడీ కేంద్రం, బస్తీ దవాఖాన, చౌకదారుల దుకాణాలు,నీటి సమస్య వంటి పలు సమస్యలపై వినతి పత్రం అందజేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి , మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంధాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## చేగుంట మండలంలో జిల్లాకలెక్టర్ సుడిగాలి పర్యటన





ప్రజాగొంతుగా (మెదక్ ప్రతినిధి ఆగస్టు 4 )సోమవారం చేగుంట మండలంలో కసాన్ పల్లి గ్రామంలో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించి అంగన్వాడీ కేంద్రాలు, ప్రాథమిక పాఠశాల, క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతి పనులను, పరిశీలించారు. ముందుగా మండల కేంద్రంలో అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి ఆటపాటలతో పూర్వ ప్రాథమిక విద్య బోధన విధానాన్ని స్వయంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలు ఆదర్శవంతంగా నిలుస్తాయన్నారు.గర్భిణీలకు చిన్నపిల్లలకు పౌష్టికాహారం అందించడంలో రాజీ పడేది లేదని ప్రభుత్వం అందించిన మెనూ ప్రకారం పోషకాహారం అందించాలన్నారు, అనంతరం ఇందిరమ్మండ్ల నిర్మాణ పురోగతిని పరిశీలిస్తూ పేదవారికి సొంత ఇంటి కల నెరవాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరమ్మండ్ల పథకాన్ని ప్రవేశపెట్టిందని అత్యంత నిరుపేదలకు అన్ని అర్హతలు పరిశీలించి ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని త్వరితగతిన ఇండ్లు నిర్మించుకొని దశలవారీగా బిల్లులు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామంలో పర్యటించి ప్రజలకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసర పరిశుభ్రతపై తీసుకోవాల్సిన చర్యలను, పంచాయతీ సెక్రెటరీ, ఆశ కార్యకర్తలకు వివరిస్తూ మీరు నిల్వ లేకుండా చూడాలని దోమల లార్వాలను సమూలంగా నిర్మూలించేందుకు ఆయిల్ బాల్స్ వేయడంతో పాటు, ఫాగింగ్ చేయించాలన్నారు.తదుపరి విద్యుత్ సబ్స్టేషన్ పరిశీలించి సబ్ స్టేషన్ ద్వారా విద్యుత్ సరఫరా అయ్యే విధానాన్ని సంబంధిత విద్యుత్ అధికారులను అడిగి తెలుసుకున్నారు నిరంతరాయ విద్యుత్ అందించడానికి పటిష్ట చర్యలు తీసుకోవాలని సబ్ స్టేషన్ లో సమస్యలు తలెత్తకుండా అందుబాటులో ఉంటూ విద్యుత్ సరఫరానుఅందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ హనుమంత రావు



ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు చౌటుప్పల్ మండలం ఎస్ లింగోటం గ్రామాన్ని ఆకస్మికం గా తనిఖీ చేసి ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం పనులు పరిశీలించారు.ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడుతూ ఇటుక సిమెంట్ స్టీల్ మరియు ఇసుక ధరలను అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా వీటి ధరలు కట్టడి చేసేందుకు తగిన చర్యలు ప్రభుత్వం వైపు నుండి చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మరియు ఇంటి నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డిఓ శేఖర్ రెడ్డి,ఎంపీడిఓ సందీప్ కుమార్,ఎంపిఓ అంజిరెడ్డి,హౌసింగ్ డిఈ నాగేశ్వర రావు,ఏఈ రజియుద్దీన్ పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన రేణుకా చౌదరి పిఏ పుల్లయ్య




ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుమాజీ కేంద్ర మంత్రివర్యులు రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి రేణుక చౌదరి పి ఏ పుల్లయ్య మధిర రేణుక చౌదరి క్యాంప్ కార్యాలయాన్ని సందర్శించి అనంతరం ఇటీవల హార్ట్ బైపాస్ సర్జరీ చేయించుకున్న డిసిసి కార్యదర్శి కర్లపూడి అప్పారావుని దెందుకూరు వారి స్వగృహానికి వెళ్లి ఆరోగ్య యోగక్షేమాలు కున్నారు అనంతరం మండల కాంగ్రెస్ నాయకులు ఆవుల గురు బ్రహ్మం తమ్ముడు ఆవుల మురళి ఇటీవల మరణించగా వారి ఇంటికి వెళ్లి వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపినారు. ఈ సందర్భంగా శ్రీమతి రేణుక సోదరి వారికి అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో జవ్వాజి ఆనందరావు దోర్నాల వెంకట రవి జల్లేపల్లి ప్రసాద్ పాల్గొన్నారు.



## ఉద్యోగం వస్తే..డీలర్ రాజీనామా చేయాల్సిందే,

### పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిటీ

మాచన రఘునందన్ .(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):రేషన్ డీలర్ కుటుంబాల్లో ఎవరికైనా ప్రభుత్వ ఉద్యోగం వస్తే..వాళ్ళు రేషన్ దుకాణం ను వదిలిపెట్టాలని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాశిల్దార్ మాచన రఘునందన్ స్పష్టం చేశారు. సోమవారం నాడు ఆయన చింత పల్లి లో మాట్లాడుతూ..రేషన్ డీలర్ల కుటుంబాల్లో..ప్రభుత్వ ఉద్యోగం వచ్చిన దాఖలాలున్నాయని,అలాంటి ఉదంతాల్లో డీలర్లు స్వచ్ఛందంగా రాజీనామ చేయడం మంచిదని సూచించారు. చౌక దుకాణాలు కేవలం ఒక ఉపాధి మార్గం అని రఘునందన్ వివరించారు.రేషన్ డీలర్ల కుటుంబాల్లో ఏ వ్యక్తి ఐనా..ప్రభుత్వ ఉద్యోగానికి ఎంపిక ఐనా..లేదా ఇప్పటికే ఉద్యోగం వస్తే.. రేషన్ డీలర్షిప్ కు స్వచ్ఛంద రాజీనామ చేయడం శ్రేష్టం అని రఘునందన్ అన్నారు. స్వచ్ఛంద రాజీనామా చేయక పోతే..సమగ్ర విచారణ జరిపి "మీ ఉద్యోగి కుటుంబానికి రేషన్ దుకాణం కూడా ఉంది" గమనించగలరు అంటూ లేఖ రాసి నిజం చెప్పాల్సిన అగత్యం ఏర్పడుతుందని "మాచన" హెచ్చరించారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం 05 ఆగస్టు 2025

# జర్నలిస్ట్ లకు ఇండ్ల కు పట్టాలు ఇవ్వాలి



ప్రత్యక్ష ప్రజాగొంతుక న్యూస్ రాయికల్ ఆగస్టు 04ఆల్ ఇండియా వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాయికల్ మండల శాఖ%ళి%రాయికల్ మండల ప్రెస్ క్లబ్ %రి%ఆధ్వర్యంలో రాయికల్ పట్టణంలోని ప్రెస్ మిత్రుల, ప్రజల సౌకర్యార్థం జెఎసి ప్రెస్ క్లబ్ భవనానికి భూమి కేటాయించాలని మరియు జర్నలిస్ట్ కాలనీ ఏర్పాటు చెయ్యాలని జిల్లా కలెక్టర్ కు ,జగిత్యాల శాసన సభ్యులు సంజయ్ కుమార్ కు మరియు మాజీ మంత్రి జీవన్ రెడ్డి కి వినతి పత్రాలు సమర్పించనైనది,రాయికల్ మండల వ్యాప్తంగా ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధానంగా వ్యవహరిస్తూ,ప్రజల సమస్యల పరిష్కారంతో పాటు ప్రభుత్వం చేపట్టి ప్రతి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి నిస్వార్థ సేవ చేస్తున్నా వివిధ మీడియా ఛానల్, పత్రికల రిపోర్టర్ లకు రాయికల్ పట్టణంలోని గతంలో డబుల్ బెడ్ రూమ్ లకు ప్రతిపాదించిన దాదాపు రెండు ఎకరాలకు పైగా ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాన్ని జర్నలిస్ట్ కాలనీకి కేటాయించి రాయికల్ మండల వ్యాప్తంగా ఉన్న సీనియర్ జర్నలిస్ట్ లు మరియు జూనియర్ జర్నలిస్ట్ లను అర్హత ప్రాతిపదికన గుర్తించి వారి పేరున విడి విడిగా భూమి పట్టాలు మంజూరు చేసి అట్టిభూమిలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి ప్రత్యేక చొరవతో జర్నలిస్ట్ లకు ఇండ్లు కట్టించి జర్నలిస్ట్ కాలనీ ఏర్పాటు చేయవలసిందిగా కోరగా అందరూ సానుకులంగా స్పందించి తమ వంతుగా నిబంధనలు అనుసరించి కృషి చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమమంలో ఆల్ ఇండియా వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కల్లెం శ్రీనివాస్ ,జిల్లా కార్యవర్గ సభ్యులు చింతకుంట సాయికుమార్ సయ్యద్ రసుల్ మండల అధ్యక్షులు ఇమ్మడి విజయ్ ,మహమ్మద్ షాకీర్ మాలావత్ వెంకటేష్ ,వై కిరణ్ రావు ,తిరుమల శంకరయ్య ,బొమ్మకంటి అనిల్ చెలిమెల మల్లేశం తదితరులు పాల్గొన్నారు

# స్నేహితురాలికి అండగా నిలిచిన తోటి మిత్రులు ...



తరిగొప్పుల మండలం ప్రజా గొంతుక ప్రతి నిధితరిగొప్పుల గ్రామానికి చెందిన 2008-2009 సంవత్సరంలో చదివిన10వ తరగతి బ్యాచ్ విద్యార్థుల ఆధ్వర్యంలో "స్నేహం కోసం ఫౌండేషన్ ఏర్పాటు చేసుకోవడం ఈ ఫౌండేషన్ తరుపున ఇదే బ్యాచ్‌కు చెందిన మిత్రురాలు మామిడాల శ్రీలత తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేయడం జరిగినది. ఆ కుటుంబానికి భరోసాగా నిలవడం కోసంఈ క్లిష్ట సమయంలో మిత్రురాలికి అండగా నిలుస్తూ వారి కుటుంబానికి అండగా మా వంతు సహకారంగా స్నేహం కోసం ఫౌండేషన్ ద్వారా రూ.10,000/- (పది వేల రూపాయలు) ఆర్థిక సాయాన్ని అందజేశారు . ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూస్నేహం కోసం ఫౌండేషన్ లక్ష్యం స్నేహితుల మధ్య అనుబంధాన్ని కాపాడుతూ, కష్ట సుఖాల సమయంలోఅవసరమైన భరోసా ఇస్తూ అండగా నిలబడటం స్నేహం కోసం ఫౌండేషన్ లక్ష్యమని అన్నారు. ఇదే మార్గంలో ప్రతి మిత్రునికి అండగా నిలిచే ప్రయత్నం కొనసాగిస్తాం. ఈ కార్యక్రమంలో అంకం రాజు, చింతల జైపాల్ ,వేణు, జోడో శ్రీను, రామకృష్ణ, పండుగ శ్రీను సంపత్ ,శ్రీకాంత్, గొలుసుల రాజు, వంగపల్లి సంధ్య తదితరులు పాల్గొనడం జరిగినది.

# ఆదరణ సేవ ఫౌండేషన్ లో పుట్టినరోజు సందర్భంగా అన్నదానం



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుమధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవ ఫౌండేషన్ నందు నల్లమల గోపికృష్ణ శ్రీమతి కిరణ్మయి ముద్దుల మనవరాలు నల్లమల భార్గవ్ మేనకోడలు తలశిల సందీప్ శ్రీమతి ఆశాలత కుమార్తె చిరంజీవి హృత్విక మొదటి పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి కేకు కటింగ్ పండ్లు స్వీట్లు మహోన్నతమైన అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి భోజనం అందజేసిన గోపికృష్ణ కి కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు హృత్విక పుట్టినరోజు శుభాకాంక్షలు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఎల్లప్పుడూ ఆనందంగా ఉండాలని భగవంతుని కోరుకున్నారు మధిర రెస్క్యూ టీం ఆదరణ ఫౌండేషన్ 9963115303 నిస్సి



# వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర 4 వ మహాసభల వాళ్ పోస్టర్లను శంషాబాద్ లోని సిపిఐ జిల్లా కార్యాలయం ఆవరణలో విడుదల చేయడం జరిగింది విడుదల కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు పుస్తకాల నర్సింగ్ రావు రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు కే రామస్వామి ఓరుగంటి యాదయ్య పై మీద జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం ప్రభు లింగం బుద్ధుల జంగయ్య పల్నాటి యాదయ్య ఆర్ యాదగిరి భారతరాజు నరసింహ కన్య నరసింహారెడ్డి వడ్ల సత్యనారాయణ ఎం ఏ రియాజ్ పాల్గొన్నారు



# బీసీ రిజర్వేషన్ల అమలు కోసం హలో బీసీ చలో ఢిల్లీ

ప్రజా గొంతుక న్యూస్/జమ్మికుంట ప్రతినిధి/ రాజు యాదవ్ సోమవారం రోజు హైదరాబాద్ నుండి ఢిల్లీ బీసీ గర్జనకు బయలుదేరిన కాంగ్రెస్ నేతలుఈ నెల 6వ తేదీన ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద జరిగే బీసీ గర్జన కార్యక్రమానికి హుజురాబాద్ నియోజకవర్గం నుండి పలువురు నాయకులు ఆదివారం ఉదయం చర్లపల్లి రైల్వే స్టేషన్ నుంచి ఢిల్లీకి బయలుదేరారు.నియోజకవర్గ ఇంచార్జి వోడితల ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో ఢిల్లీ కి హుజురాబాద్ నియోజకవర్గం నుండి తరలి వెళ్లిన కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులు ఈ నెల 5,6,7 లలో బీసీ రిజర్వేషన్ కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్నా లో పాల్గొననున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ లకు 42% రిజర్వేషన్ కోసం అసెంబ్లీ తీర్మానం చేసి, గవర్నర్ కు పంపిన దాని రాష్ట్రపతి ఆమోదించి తక్షణమే రిజర్వేషన్లు ఇవ్వాలని తరలి వెళ్లడం జరుగుతుంది.బీసీ రిజర్వేషన్ల పరిరక్షణ, హక్కుల కోసం కేంద్రాన్ని నిలదియాలని ఉద్దేశంతో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం చైర్మెన్ ఇంగిలే రామారావు, హుజురాబాద్ మండల అధ్యక్షులు కిరణ్, మాజీ అధ్యక్షులు మహేందర్, మాజీ ఎంపీపీ శ్రీకాంత్,సీనియర్ నాయకులు శివ, సాహెబ్ హుస్సేన్, అప్సర్,కమలాపూర్ మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్,సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు రేషన్ కార్డుల పంపిణీ పండుగ



ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రంలో...రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులను అందిస్తామని కాంగ్రెస్ నేత, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.రేపు మధ్యాహ్నం 12 గంటలకు రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా మహేశ్వరం నియోజకవర్గం లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేయనున్నట్లు కేఎల్ఆర్ తెలిపారు.మల్లాపూర్ - ఆర్సీఐ రోడ్డులో ఉన్న యేల్మేటి అమరేందర్ రెడ్డి కన్వెన్షన్ హాల్ ( వై ఎ ఆర్) ను బాలాపూర్ మండల అధికారులతో కలిసి పరిశీలించారు.రేషన్ కార్డు లబ్ధిదారులు, ఇందిరమ్మ కమిటీలు, కాంగ్రెస్ శ్రేణులకు ఎక్కడ ఇబ్బందులు లేకుండా చూడాలని కేఎల్ఆర్... తన వ్యక్తిగత సిబ్బందిని ఆదేశించారు.భోజన వ్యవస్థలో సైతం లోటుపాట్లు లేకుండా కమిటీలు సమన్వయం చేసుకోవాలని లక్ష్మారెడ్డి సూచించారు.మంత్రి శ్రీధర్ బాబు గఇచ్చిన తర్వాత మిగిలిన కార్డులను ఇంటి వద్దకే ఇందిరమ్మ కమిటీ సభ్యులు తెచ్చి ఇస్తారని... రాని అర్హులైన లబ్ధిదారులు సైతం ఆందోళన చెందవద్దన్నారు



# చలో ఢిల్లీ... ఉద్యమంలో మేము సైతం.. ఆవుల యాదయ్య

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో నుండి ఆవుల యాదయ్య ఆధ్వర్యంలో...చలో ఢిల్లీ మహేశ్వరం బిసి కాంగ్రెస్ పార్టీ నాయకులు తరలి వెళ్లారు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆవుల యాదయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హరి కిషన్ గౌడ్, పెద్దపులినాగారం గ్రామ అధ్యక్షులు గణపురం రాజు, దుబ్బచెర్ల సేవ దళ్ ప్రధాన కార్యదర్శి కే సుధాకర్,డబిల్ గుడా గ్రామ అధ్యక్షులు,బుర్ర దయాకర్,ఎస్టీ సెల్ ఉప అధ్యక్షులు,వి నరసింహ పెద్దమ్మ తండా.

# రామన్నపేట నియోజకవర్గాన్ని ప్రకటించే వరకు పోరాడుదాం



ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్ రామన్నపేటను నియోజకవర్గ సాధన సమితి కమిటీ ఆధ్వర్యంలో రామన్నపేట పట్టణ కేంద్రంలో సమీక్ష సమావేశం నిర్వహించారు సోమవారం రోజు రామన్నపేట పట్టణ కేంద్రంలో సాధన సమితి కమిటీ అధ్యక్షుడు బోడ్డుపల్లి లింగయ్య ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నియోజకవర్గ సాధన కమిటీ అధ్యక్షులు రెబ్బస్ రాములు మాట్లాడుతూరామన్నపేట ను నియోజకవర్గం గా ప్రకటించేంత వరకు అందరం కలిసి నిరంతరం పోరాడవలసిన అవసరం ఉంది అన్నారు.రాబోయే రోజుల్లో సంతకాల సేకరణ కార్యక్రమం, మరియు నియోజకవర్గ సాధన ప్రచార ర్యాలీలు అన్ని జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందించడం ఎమ్మెల్యే,ఎంపీ మంత్రులకు, ముఖ్యమంత్రి ,మరియు డిలిమిటేషన్ కమిటీ ని ప్రధానమంత్రి వరకు వాళ్ళను కలసి వినతి పత్రాలు అందజేస్తామనిధర్నాలు రాస్తారోకో చెయ్యడానికి కూడా సిద్ధపడుతున్నామనిఈ న్యాయమైన పోరాటం లో ప్రతి ఒక్కరూ పాల్గొని పోరాడి నియోజకవర్గం సాధించుకుందాం పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర రమేష్,నల్ల నరేందర్వర్కాల గోపాల్,ఎం.డి ఫజల్, గంగాపురం యాదయ్య ,గడ్డం యాదగిరి,కునూరు కృష్ణ ఎర్ర బిక్షపతి,యదాసు లక్ష్మన్ ,శ్రీ రామోజు నర్సింహ్మా చారి, పెండెం రవీందర్ తదితరులు పాల్గొన్నారువ్

# ఘనంగా కేడీసీసీ బ్యాంక్ వైస్ చైర్మన్ పింగళి రమేష్ జన్మదిన వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట ప్రతినిధి/ రాజు యాదవ్కరీంనగర్ జిల్లా డిసిసి బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్ జన్మదిన వేడుకలు జమ్మికుంట పట్టణం తోపాటు ఇల్లంతకుంట మండల కేంద్రంలో యూత్ నాయకులు అట్టహాసంగా నిర్వహించారు. పట్టణంలోని శివాలయంలో అన్నదానం నిర్వహించి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు అనంతరం గాంధీ చౌరస్తాలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు జెకె జానీ అఖిల్ గౌడ్ కొమ్ము నరేష్ మాట్లాడుతూ, మండలంలోని విలాసాగర్ గ్రామంలో ఒక రైతు కుటుంబంలో జన్మించిన రమేష్ తన రాజకీయ ప్రస్తానాన్ని అప్పటి మాజీ మంత్రి టిడిపి నేత ముద్దసాని దామోదర్ రెడ్డి హయాంలో రాజకీయాల్లోకి వచ్చాడని తెలిపారు. అప్పటినుండి తన రాజకీయ ప్రస్థానాన్ని మొదలుపెట్టిన రమేష్ అతి చిన్న వయసులోనే విలాసాగర్ గ్రామ సర్పంచ్ గా గెలిచి తన సేవలను అందించారు. అనంతరం తెలంగాణ ఉద్యమ సమయంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరి జమ్మికుంట మండల అధ్యక్షుడిగా పనిచేస్తూనే జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నియమితులై రైతులకు కార్మికులకు తన సేవలను అందించి మంచి పేరు తెచ్చుకున్నారని తెలిపారు. అనంతరం ఉమ్మడి కరీంనగర్ జిల్లా డిసిసి బ్యాంక్ వైస్ చైర్మన్ గా తన సేవలను అందిస్తూ వస్తున్నారని రాబోయే రోజుల్లో రమేష్ మరిన్ని ఉన్నతమైన పదవులు పొంది ముందుకు సాగాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. నిస్వార్థ సేవకుడిగా పేరుపొందిన రమేష్ అన్ని తరాల వారితో అన్ని వర్గాల వారితో సత్సంబంధాలు కలిగి ఉన్నాడని అన్నా అని పిలిస్తే పలికే మనస్తత్వం రమేష్ కు ఉన్నదని వారు అన్నారు. భవిష్యత్తులో పింగిలి రమేష్ కు అండగా నిలబడి వారి రాజకీయ ప్రయాణంలో అండగా నిలుస్తామని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జవ్వాజి అనిల్ వజపల్లి రాజు అర్జున్ ఎం రవీందర్రావు తో పాటు సుమారు వందమంది కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# హవల్దార్ తాటి నరేందర్ కు ఆత్మీయ వీడ్కోలు సమావేశం




ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓధెల మండలం పొత్కపల్లి గ్రామానికి చెందిన తాటి నరేందర్ భారత సైన్యంలో హవాల్దార్ హోదాలో రెండు దశాబ్దాల పాటు విలువైన సేవలు అందించి జూలై మాసంలో రిటైర్ అయిన సందర్భంగా పొత్కపల్లిలో కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. భారత సైనిక దళంలో ఆయన 22 సంవత్సరాల కాలంలో పంజాబ్, శ్రీనగర్, మహారాష్ట్ర, రాజస్థాన్ లాంటి క్లిష్టమైన ప్రదేశాలతో పాటు లేహ్ (లడ్డాక్) లాంటి అత్యంత కఠినమైన శీతల ప్రాంతాలలో సైతం వివిధ హోదాల్లో పని చేశారు. దేశ రక్షణ కోసం భారత సైన్యంలో అత్యంత విధేయత, అత్యుత్తమ క్రమశిక్షణ మరియు సేవాభావం తో లేహ్ మరియు శ్రీనగర్ లాంటి విభిన్న కఠిన ప్రదేశాల్లో సైన్యంలో పనిచేసి పలువురి మన్ననలు పొందారు.నిండు మనస్సుతో దేశసేవలో పాలుపంచుకుని, తన సైనిక జీవితాన్ని పూర్తి చేశారు. జూలై 2003 సంవత్సరంలో భారత సైన్యంలో చేరి 22 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకుని జూలై 2025 లో రేడియో ఆపరేటర్ గా రిటైర్ అయ్యారు. ఈ సందర్భంగా తాటి నరేందర్ సేవలను గుర్తించి స్వగ్రామం పోత్కపల్లిలో కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి సన్నిహిత బంధుమిత్రులు, గ్రామ పెద్దలు, సైనిక కుటుంబ సభ్యులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. అనేకమంది గ్రామస్తులు, ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేసి దేశ రక్షణ కోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమానికి హాజరైన పొత్కపల్లి ఎస్ఐ దీకొండ, రమేష్ మాట్లాడుతూ.. దేశ సేవలో రెండు దశాబ్దాల పాటు వివిధ హోదాలలో పనిచేసిన నరేందర్ ను నేటి యువత ఆదర్శంగా తీసుకొని దేశ రక్షణలో పాలుపంచుకోవాలని కోరారు. యువకులు చెడు వ్యసనాలకు దూరంగా , అత్యంత క్రమశిక్షణతో చదువుతోపాటు జీవితాన్ని కొనసాగిస్తూ సమాజంలో ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. దేశం పట్ల గౌరవభావంతో మెలుగుతూ అవసరమైన సందర్భాల్లో రక్షణ కోసం యువత ముందు వరుసలో నిలబడి భారత సైన్యంలో పనిచేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఓదెల మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి మాట్లాడుతూ.. తమ ప్రాంతానికి చెందిన వ్యక్తి అత్యంత గౌరవనీయమైన దేశ సైన్యంలో రెండు దశాబ్దాల పాటు పనిచేయడం గర్వంగా ఉందన్నారు. ప్రభుత్వపరంగా వారికి అందజేయాల్సిన ప్రయోజనాల కోసం తాము కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సన్మాన గ్రహీత నరేందర్ మాట్లాడుతూ.. దేశానికి సేవ చేయడం నా జీవితానికే గర్వకారణం. ప్రతి క్షణం నా దేశాన్ని సురక్షితంగా ఉంచేందుకు అంకితభావంతో పని చేశాను" అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని నరేందర్ సోదరుడు తాటి నవీన్, సంతోష్ నిర్వహించగా ఈ కార్యక్రమంలో పుత్కపల్లి ఎస్ఐ దీకొండ, రమేష్, ఓదెల కాంగ్రెస్ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి, మాజీ చైర్మన్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి, నాయకులు అంబాల కొమురయ్య, వేయిగండ్ల తిరుపతి, రెడ్డి రజనీకాంత్ గౌడ్, వంగ శ్రీనివాస్, ఓదెల మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# నిలిచిపోయిన కౌకొండ, పరకాల అంబాల రోడ్డు పనులు





ప్రజా గొంతుక ప్రతినిధి :పరకాల ఆగస్టు 4 :హన్మకొండ జిల్లా నడికుడ మండల కేంద్రంలోని కౌకొండ గ్రామంలో ఇటీవల కౌకొండ పరకాల అంబాల రోడ్డు పనులను ప్రారంభించాలని ధర్మ సమాజ్ పార్టీ నడికుడ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు రోడ్డు పనుల విషయంలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వివరిస్తున్నారని సదరు కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకొని పనులు పునర్ ప్రారంభించాలని ఆ పార్టీ శ్రేణులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అయితే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేకుండా పోయిందని ఆ పార్టీ శ్రేణులు మరోమారు ముందడుగు వేసి పత్రిక ముఖంగా ఎన్ని ప్రకటనలు చేసిన ఫలితం కనిపించకపోవడంతో ఆ పార్టీ శ్రేణులు గ్రామంలో ఉన్నటువంటి వాట్సాప్ గ్రూపుల్లో గ్రామ సమస్యలపై చర్చ జరగడంతో కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా సదర్ కాంట్రాక్టర్ చెప్పగా ఒకటి రెండు రోజుల్లో పనులు ప్రారంభిస్తామని ఎమ్మెల్యే చెప్పడంతో గ్రామ కాంగ్రెస్ నాయకులు ధర్మ సమాజ్ పార్టీ నాయకులకు చెప్పడంతో గ్రామ సమస్య సుఖాంతమైందని అటు కాంగ్రెస్ ఇటు ధర్మ సమాజ్ పార్టీ ఆనందం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే రెండు రోజుల్లో పనులు ప్రారంభిస్తానని హామీ ఇచ్చి వారం రోజులు కావస్తున్న ఇప్పటికీ పనులు ప్రారంభించకపోవడంతో స్థానిక గ్రామ ప్రజలు అసలు కౌకొండ గ్రామ రోడ్డుకు గ్రహణం పట్టిందా? గ్రామ నాయకుల నిర్లక్ష్యమా? కౌకొండ గ్రామంలో వివిధ పార్టీల నాయకులు ఉన్న గ్రామానికి ఎలాంటి లాభం లేదని ప్రజలు బహిరంగంగానే విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. పక్క గ్రామాల రోడ్లు చూస్తుంటే ఆనందమేస్తుంది. మా గ్రామ నాయకుల నిర్లక్ష్యమే మా గ్రామానికి శాపంగా మారిందా అనే రీతిలో ప్రజలు ఉన్నారు. ఏ పార్టీ అధికారంలో ఉన్న మన గ్రామానికి కావాలి అని అడిగే సాహసం చేయకపోవడమే ఈ గ్రామ ప్రజలు చేసుకున్న పాపమా? ఎవరైనా గ్రామానికి సంబంధించిన పనులపై ప్రశ్నిస్తే కూటమిగా ఏర్పడి ప్రశ్నించే వారిని అనగదొక్కడంలో గ్రామ నాయకులు ముందే ఉంటారని సామాన్య ప్రజలు చర్చించుకుంటున్నారు. అయితే ఏదేమైనాప్పటికీ కౌకొండ గ్రామానికి ఉన్న లింకు రోడ్లు కౌకొండ -ధర్మారం, వెలంపల్లి,పోచారం,కంటాత్మకూర్ స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి సదర్ కాంట్రాక్టర్ పై ఆర్ అండ్ బి అధికారులపై చర్యలు తీసుకోవాలని రోడ్డు మరమ్మతులు కల్పించి నూతనగా రోడ్లు నిర్మించాలని ప్రజలు వేడుకుంటున్నారు

# చినుకు పడితే ఎక్కడి వారు అక్కడే



కొందుర్గు, ఆగస్టు 4(,ప్రజా గొంతుక ప్రతినిధి):కొందుర్గు ఉమ్మడి మండలంలో కురిసిన భారీ వర్షాల ప్రభావంతో లాలాపేట వాగు ఉప్పొంగి, చేన్ల పనులకు వెళ్లిన రైతులు, వివిధ పనుల కోసం ఊరుని దాటి వెళ్లిన ప్రజలు ఇళ్లకు చేరుకోవడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. లాలాపేట%-%ఉమ్మెంతాల్ గ్రామాల మధ్య ఉన్న వాగు వద్ద ఈ పరిస్థితి ఏర్పడిందని బీజేపీ కొందుర్గు మండల అధ్యక్షుడు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి తెలిపారు.ఆకస్మికంగా వాగు పరివాహక ప్రాంతాన్ని పరిశీలించిన ఆయన, అక్కడున్న రైతులు, వాహనదారులతో మాట్లాడి, వాగు ఉధృతి తగ్గిన తర్వాత మాత్రమే దాటాలని సూచించారు. కొందరు రైతులు సాహసం చేస్తూ ప్రాణాలను పణంగా పెట్టి ఉధృతంగా ప్రవహిస్తున్న వాగు దాటేందుకు ప్రయత్నించడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. అలాంటి సాహసాలకు పూనుకోకుండా జాగ్రత్త వహించాలని విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వం వెంటనే స్పందించి, లాలాపేట%-%ఉమ్మెంతాల్ ప్రజల చిరకాల కోరిక అయిన బ్రిడ్జి పనులను తక్షణం ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భనలో కొందుర్గు మండల ఉపాధ్యక్షులు వడ్ల చంద్రశేఖర్ చారి, వెంకట్ రెడ్డి, అంజిరెడ్డి, భూపాల్ రెడ్డి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# మేమెంతో మాకంత వాటా దక్కాలి



ప్రజా గొంతుక న్యూస్,(ఆగష్టు04) సూర్యాపేట:బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో మేమెంతో మాకంతా వాటా దక్కాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నిద్ర సంపత్ నాయుడు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని శ్రీ సాయి త్రివేణి డిగ్రీ కళాశాల ఆవరణలో ఈనెల 7వ తేదీన గోవా రాష్ట్రంలోని శ్యాం ప్రసాద్ ముఖర్జీ స్టేడియంలో బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో చేపట్టిన అఖిల భారత పదవ జాతీయ ఓబీసీ మహాసభ గోడపత్రికను మంగళవారం ఆవిష్కరించి మాట్లాడారు. దేశవ్యాప్తంగా తక్షణమే బిసి కులగణన నిర్వహించి జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాల్లో బీసీల రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంపించిన 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును తక్షణమే 9వ షెడ్యూల్ లో చేర్చాలని డిమాండ్ చేస్తూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఆగస్టు 7వ తేదీన గోవా రాష్టంలోని శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఇండోర్ స్టేడియంలో అఖిల భారత 10వ జాతీయ ఓబిసి మహాసభను ఏర్పాటు చేశామని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దివ్య, కవిత, నవ్య, అలేఖ్య, సురేష్, నరేష్, సందీప్, మహేందర్,విష్ణు,జె,మధు, నాగరాజు, ప్రకాష్, అనిల్ పరమేష్, రాజశేఖర్,పలువురు బీసీ యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు



# అంగన్వాడి కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలు

ప్రజా గొంతుక న్యూస్ / శాయంపేట ఆగస్టు 4 :హనుమకొండ జిల్లా కొప్పుల గ్రామంలోని అంగన్వాడి కేంద్రాలలో సోమవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్లు మాట్లాడుతూ తల్లిపాలు పుట్టిన బిడ్డకు వెంటనే తాగించడం వలన రోగనిరోధక శక్తి బలపడేందుకు తోడ్పడుతాయి అని బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు తాగించడం వలన శిశువులకు ఎలాంటి జబ్బులు రాకుండా వ్యాధుల నుండి రక్షణ కల్పిస్తాయన్నారు ముర్రుపాలు తాగించడం వలన బిడ్డతోపాటు తల్లి కూడా ఆరోగ్యవంతంగా ఉంటుందన్నాని బాలింతలు వారి పిల్లలకు ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే తాగించాలని ఎలాంటి డబ్బా పాలు తాగించకూడదని ఆరు నెలలు దాటిన తర్వాత దానికి సంబంధించిన అనుబంధ ఆహారం అందించాలన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు వజ్ర ,భాగ్యలక్ష్మి, కళ్యాణి ,రజిత, ఏఎన్ఎంలు, సిఏలు, ఆశా వర్కర్లు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు పిల్లలు పాల్గొన్నారు.

# ఒక్క బటన్‌తో 9.7 కోట్ల రైతుల ఖాతాల్లో రూ.20,500 కోట్లు జమ



కొందుర్గు, ఆగస్టు 4( ప్రజా గొంతుక):ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో జరిగిన కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశంలోని 9.7 కోట్ల మంది రైతులకు 20వ విడత పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద ఒక్కొక్కరికి రూ.2,000 చొప్పున మొత్తం రూ.20,500 కోట్లు జమ చేశారు. ఈ సందర్భంగా కొందుర్గు మండల బీజేపీ అధ్యక్షుడు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి సంతోషం వ్యక్తం చేశారు.రైతుల పట్ల మోదీకి ఉన్న నిబద్ధతకు ఇది నిదర్శనమని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్రమం తప్పకుండా రైతుల ఖాతాల్లో నిధులు జమ అవుతున్నాయని తెలిపారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయాలన్న లక్ష్యంతో ప్రతి సంవత్సరం పంటలకు మద్దతు ధర పెంపు, పంట బీమా యోజన, ఎరువుల సబ్సిడీ, సకాలంలో కిసాన్ సమ్మాన్ నిధి విడుదల వంటి పథకాలు అన్నదాతలకు మేలు చేస్తున్నాయని చెప్పారు.ప్రస్తుతం సాగు పనులు జోరుగా జరుగుతున్న తరుణంలో పీఎం కిసాన్ నిధులు ఎంతో ఉపయోగపడతాయని, కొందుర్గు మండల అన్నదాతల తరపున ప్రధానికి ధన్యవాదాలు తెలిపారు.

# ఒక్క బటన్‌తో 9.7 కోట్ల రైతుల ఖాతాల్లో రూ.20,500 కోట్లు జమ



కొందుర్గు, ఆగస్టు 4( ప్రజా గొంతుక ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో జరిగిన కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశంలోని 9.7 కోట్ల మంది రైతులకు 20వ విడత పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద ఒక్కొక్కరికి రూ.2,000 చొప్పున మొత్తం రూ.20,500 కోట్లు జమ చేశారు. ఈ సందర్భంగా కొందుర్గు మండల బీజేపీ అధ్యక్షుడు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి సంతోషం వ్యక్తం చేశారు.రైతుల పట్ల మోదీకి ఉన్న నిబద్ధతకు ఇది నిదర్శనమని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్రమం తప్పకుండా రైతుల ఖాతాల్లో నిధులు జమ అవుతున్నాయని తెలిపారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయాలన్న లక్ష్యంతో ప్రతి సంవత్సరం పంటలకు మద్దతు ధర పెంపు, పంట బీమా యోజన, ఎరువుల సబ్సిడీ, సకాలంలో కిసాన్ సమ్మాన్ నిధి విడుదల వంటి పథకాలు అన్నదాతలకు మేలు చేస్తున్నాయని చెప్పారు.ప్రస్తుతం సాగు పనులు జోరుగా జరుగుతున్న తరుణంలో పీఎం కిసాన్ నిధులు ఎంతో ఉపయోగపడతాయని, కొందుర్గు మండల అన్నదాతల తరపున ప్రధానికి ధన్యవాదాలు తెలిపారు.



# పేకాట స్థావరంపై మెదక్ టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి .

ప్రజాగొంతుక ( మెదక్ ప్రతినిధి ఆగస్టు 4)మెదక్ జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు ఐపి ఎస్ గారి ఆదేశాల మేరకు రంగంపేట్ గ్రామ పరిధిలోని అరిగే రమేష్ ఫామ్ హౌస్ లో కొందరు పేకాట ఆడుతునరానే సమాచారంతో మెదక్ టాస్క్ ఫోర్స్ పోలీస్లు దాడి నిర్వహించారు.ఈ దాడిలో పేకాట ఆడుతున్న తొమ్మిది మంది వ్యక్తులను అదుపులోకి తీసుకోవడం జరిగింది. వారిని కొల్చారం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం చేసి వారి వద్ద నుండి రూ. 32,206/- నగదు, 07 సెల్ ఫోన్లు మరియు 04 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం 05 ఆగస్టు 2025

# థీమ్ పార్క్ మరియు డ్రైనేజ్ పైప్ లైన్ పనులు సమీక్ష కార్పొరేటర్,





ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి యువకిశోర్ రామచంద్రపురం ఆగస్టు 4, ఈరోజు రామచంద్రాపురం డివిజన్ కాకతీయ నగర్ కాలనీలో ఉన్న కాకతీయ నగర్ సొసైటీ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న సొసైటీ స్థలంలో హెచ్ఎండిఏ ద్వారా పెద్ద ఎత్తున నిర్మిస్తున్న థీమ్ పార్క్ ను హెచ్ఎండిఏ ఏఈఈ రంజిత్ తో కలిసి జరుగుతున్న పనులను పరిశీలించి పనులను వేగవంతం చేయాలని ఆదేశించినా రామచంద్రపురం కార్పొరేటర్,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ .అనంతరం నూతనంగా వేసిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్ లైన్ వల్ల రోడ్ మొత్తం అస్తవ్యస్తంగా మారింది అని జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగ ఏఈ దివ్య తో కలిసి పర్యటించి నూతన సీసీ రోడ్ కొరకు ప్రతిపాదన తయారు చెయ్యమని ఆదేశించిన కార్పొరేటర్.అలాగే కాలనీ లో వేసిన డ్రైనేజీ పైప్ లైన్ పనులు త్వరగా పూర్తి చెయ్యాలి అని జలమండలి మేనేజర్ లోకేష్ కి ఆదేశించడం జరిగింది.వారితో కాలనీ అధ్యక్షులు అమృత్ సాగర్,నరేంద్ర బాబు,ప్రభాకర్ రెడ్డి,మునీందర్,శ్రీధర్,అంజద్ ఖాన్,ఉమాశంకర్ రెడ్డి,ఎన్ ఎస్ రెడ్డి తదితరులు.




# పుట్టిన బిడ్డకు తల్లిపాలు ఎంతో శ్రేయస్కరం

ప్రజా గొంతుక న్యూస్ /ఆత్మకూర్ ఆగస్టు 4 :హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం నీరుకుల్లా గ్రామంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. తల్లిపాల ప్రాముఖ్యతపై సరైన అవగాహన లేకపోవడంతో కుటుంబ పరిస్థితుల కారణంగా తల్లులు తమ పిల్లలకు తల్లిపాలను సక్రమంగా అందించడం లేదు. ఫలితంగా పిల్లలకు సరైన పోషకాలు అందక వ్యాధుల బారిన పడుతున్నారు. గుర్తించిన ప్రభుత్వం తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించేందుకు ప్రతి ఏటా తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తోంది. మహిళా శిశు సంక్షేమ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వారోత్సవాల్లో అంగన్వాడి కార్యకర్తలు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎం, మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# యువత ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలి


ప్రజాగొంతుక ప్రతినిది,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)రాష్ట్ర యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ (డీట్రైల్స్) ను ప్రారంభించిందని, యువత దీనిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు.సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కలెక్టర్ డీట్రైల్స్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. తరువాత, రాష్ట్రంలోని ప్రైవేట్ సంస్థలలో నిరుద్యోగ యువతకు నిరంతర ఉపాధి కల్పించడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) ద్వారా ఆధారితమైన డీట్రైల్స్ వెబ్‌సైట్‌ను గత సంవత్సరం డిసెంబర్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రారంభించారని ఆయన అన్నారు. నిరుద్యోగులు ఈ వెబ్‌సైట్‌లో ఉచితంగా నమోదు చేసుకోవచ్చని మరియు డీట్రైల్స్ రిజిస్ట్రేషన్ ప్రక్రియలో భాగంగా, వారు విద్యా అర్హతలు, నైపుణ్యాలు వంటి ప్రాథమిక సమాచారంతో వారి ప్రొఫైల్‌లను పూర్తి చేయాల్సి ఉంటుందని కలెక్టర్ వివరించారు.దరఖాస్తు ప్రక్రియ పూర్తి చేసిన నిరుద్యోగ యువతకు వారి నైపుణ్యాలు, విద్యా అర్హతలు, నివాస ప్రాంతం మొదలైన వాటి ఆధారంగా ఉద్యోగ సమాచారం.అందించబడుతుందని, తయారీ, ఐటీ, ఫార్మా, వ్యవసాయ యజమానులు (యజమానులు) ఈ ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లో నమోదు చేసుకుని, అవసరమైన నైపుణ్యాలు, అనుభవం మరియు అర్హతలను తెలియజేస్తూ ఉద్యోగ సమాచారాన్ని అందిస్తారని కలెక్టర్ వివరించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) ఆధారంగా పనిచేసే ఈ డిజిటల్ ప్లాట్‌ఫామ్ నిరుద్యోగులకు మరియు ఉద్యోగస్థులకు మధ్య ప్రధాన వారధిగా పనిచేస్తుందని, యువత కోరుకునే నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి వివిధ నైపుణ్య శిక్షణ సంస్థలు అందించే కోర్సుల సమాచారాన్ని కూడా అందిస్తుందని ఆయన అన్నారు. ప్రస్తుతం ఐఐటీలు, పాలిటెక్నిక్‌లు, డిగ్రీలలో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన శిక్షణ, వాటిని పూర్తి చేసిన వారికి శిక్షణా కోర్సుల గురించి కూడా ఇది సమాచారాన్ని అందిస్తుందని ఆయన అన్నారు. ప్రైవేట్ రంగంలో నిరంతర ఉపాధి లక్ష్యంగా ప్రారంభించిన ఈ డీఈఈటీలో వెంటనే నమోదు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, డిఆర్ఓ సంగీత, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# గీతా కార్మికుడు మృతి



వలిగొండ ఆగస్టు 4 ప్రజా గొంతుక ప్రతినిధి వలిగొండ మండలంలోని పైల్మాన్ పురం గ్రామానికి చెందిన. వట్టిపల్లి అంజయ్య సోమవారం గీతా వృత్తిలో భాగంగా తాటి చెట్టు ఎక్కి పై నుంచి కిందపడి గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు మృతుని కుమారుడు లింగస్వామి ఇచ్చిన ఫిర్యాదుతో వలిగొండ ఎస్సై యుగంధర్ గౌడ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## బీసీలకు42%రిజర్వేషన్లకు చలోఢిల్లీకార్యక్రమానికి మద్దతుగా ఎర్రవల్లి రవి.



ప్రజా గొంతుక ప్రతినిధి ఎద్దుల దేవేందర్ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా.
బీసీలకురాజకీయంగా 42% పార్లమెంటులో చట్టసవరణచేయాలని కాంగ్రెస్,పార్టీఆధ్వర్యంలో జంతర్ మంతర్ దగ్గరతలపెట్టినచలోఢిల్లీకార్యక్రమంసందర్భంగాఢిల్లీవెళు_న్నతెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ తో కలిసిఢిల్లీవెళ్తున్నఎర్రవల్లిమాజీసర్పంచ్,యువజన కాంగ్రెస్ తాలూకా మాజీఅధ్యక్షుడుజోగుల రవి.ఢిల్లీలోజరుగుతున్న42%రిజర్వేషన్లకోసమై కాంగ్రెస్ పార్టీముఖ్య నాయకులతోకలిసిచర్లపల్లి రైల్వే స్టేషన్ నుండి బయలుధేరిన ఎర్రవల్లి మాజీ సర్పంచ్ జోగుల రవి.

# ఇద్దరు అన్నదమ్ముల మృతి



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు చింతకాని మండలం నాగులవంచ గ్రామంలో గల రెడ్డి చెరువులో చేపలకు మేత వేయడానికి వెళ్లి ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములు మృతి చెందారు. వారి అంత్యక్రియల కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా కాంగ్రెస్ పార్టీ కోసం క్రియాశీలకంగా అంకితభావంతో పనిచేస్తూ ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీకి అండగ నిలిచిన కంభం నాగేశ్వరరావు మరియు కంభం సత్యం అన్నదమ్ములు ఇద్దరు ఒకేరోజు ఆకాల మరణం చెందడం బాధాకరమైన సంఘటన అని అన్నారు. వారి మరణం వ్యక్తిగతంగా తనకు కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని వారి పవిత్ర అత్మకు శాంతి చేకురాలని కొరుకుంటూ ఈ క్లిష్ట సమయంలో వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని ప్రార్థిస్తున్నట్లు తెలియజేశారు. ఒకేసారి ఇద్దరు అన్నదమ్ములు చెరువులో మునిగి చనిపోవడంతో గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి కుటుంబ సభ్యులు బంధువులు శోకసముద్రంలో మునిగిపోయారు వారి రోదనలు కంటతడి పెట్టించాయి. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బంధువులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


## ఏపీఎం గా బాధ్యతలు చేపట్టిన రాజ శేఖర్



ప్రజా గొంతుక/హత్నూర ఆగస్టు04//హత్నూర మండలం నూతన ఏ పి ఎం గా రాజశేఖర్ సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు.ఇంతకు ముందు ఇక్కడ ఏ పి ఎం గా పని చేసిన దేవేందర్ ఆందోలు మండ లానికి బదిలీపై వెళ్లారు.

# ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామంలో గొల్ల చిన్నయ్య మరియు గుండోజి రాజేందర్ కు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో ఈరోజు వారు ఇల్లుకు ముగ్గు పోసుకోవడం జరిగింది. వారు మాట్లాడుతూ



ఇందిరమ్మ ఇల్లు వచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని, సీఎం రేవంత్ రెడ్డికి మరియు జీవన్ రెడ్డి కి చాలా రుణపడి ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాయికల్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జక్కుల సాగర్ మరియు గ్రామ నాయకులు పాల్గొన్నారు



# పోలీస్ ప్రజా వాణికి 21 పిర్యాదులు.

జిల్లాఎస్పీటీశ్రీనివాసరావు. ప్రజా గొంతుక ప్రతినిధి ఎద్దుల దేవేందర్ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా. బాధితులనుండివచ్చిన ఫిర్యాదుల పట్ల వెంటనే స్పందించిచట్టప్రకారంచర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు పోలీస్ అధికారులను ఆదేశించారు.సోమవారంప్రజావాణికార్యక్రమంలోభాగంగాజిల్లాలోని వివిధప్రాంతాల నుండి వచ్చిన 21మంది బాధితుల ఫిర్యాదులను జిల్లాఎస్పీక్షుణ్ణంగాపరిశీలించి వారిసమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయా సమస్యలపై వివరాలు తెలియచేసిన జిల్లా ఎస్పీటిశ్రీనివాసరావుభూవివాదాలకుసంబందించిన పిర్యాదులు, కొడుకులుతల్లిదండ్రులు లను చూడక పోవడం,ఊ భార్యభర్తలమధ్యవేధింపులపిర్యాదులు,గొడవలు,లైంగిక వేధింపులకు సంబంధించినపిర్యాదులనుజిల్లాఎస్పీపరిశీలించారు. ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపిచట్టపరమైనచర్యలుతీసుకొవాలనిసంబంధితఎస్సైలను,సీఐలనుజిల్లాఎస్పీఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్పి వై.మోగిలయ్య, అలంపూర్,శాంతినగర్ సీఐ లురవిబాబు,టాటా బాబు,ఫిర్యాదుదారులు తదితరులుపాల్గొన్నారు

## నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్న వాహనాల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి -జి శివశంకర్



నల్లగొండ జిల్లా ప్రతినిధి : ప్రజా గొంతుక న్యూస్– ఆగస్టు:04నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా కొందరు వ్యక్తులు తమ సొంత వాహనాలకు గవర్నమెంట్ డ్యూటీ స్టిక్కర్స్ వేసుకుని , వాహనాలకు పోలీస్ సైరన్,పోలీస్ సిగ్నల్ లైట్స్ అమర్చుకుని తిరుగుతున్నారని ఇట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ సమాచార హక్కు మానవ హక్కు లా సమితి రాష్ట్ర కోశాధికారి జి శివ శంకరాచారి స్థానిక నాగార్జునసాగర్ టౌన్ పోలీస్ స్టేషన్ లో వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గవర్నమెంట్ కు సంబంధించిన వాహనాలకు మాత్రమే గవర్నమెంట్ డ్యూటీ అనే స్టిక్కర్స్ వినియోగించాలని అనధికారికంగా తమ సొంత వాహనాలకు గవర్నమెంట్ డ్యూటీ స్టిక్కర్స్ వేయించుకోవడం చట్టరీత్యా నేరమని, ప్రజలు తమ వాహనాల కు పోలీస్ సైరన్ అమర్చకూడదని తెలిపారు, ఇట్టి విషయమై ప్రజాప్రయోజనార్థం స్థానిక నాగార్జునసాగర్ పోలీస్ స్టేషన్లో సమాచార హక్కు మానవ హక్కు లా సమితి తరపున వినతి పత్రం ఇచ్చామని ఈ విషయంపై స్థానిక ఎస్సై ముత్తయ్య సానుకూలంగా స్పందించారని నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్న వాహన యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారన్నారు.

# సంక్షేమ ఆశ్రమ పాఠశాల ఫుడ్ పాయిజన్ ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలి పి డి ఎస్ యు .



ప్రజా గొంతుక ప్రతినిధి/ ఖమ్మం కల్లూరు ఆశ్రమ పాఠశాల వార్డెన్ ను సస్పెండ్ చేయాలినీల చారు, పురుగులన్నం ఎంతకాలంకల్లూరు గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి జి మస్తాన్ మాస్తాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక కల్లూరు సోమవారం నాడు ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ఫుడ్ పాయిజన్ కావడంతోనే విద్యార్థులను కల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో, విద్యార్థులు నీల చారు, పురుగులన్నం, చాలి చాలని అర్ధాఆకలి తో అలమటిస్తూ, వరస ఫుడ్ పాయిజన్ లతో విద్యార్థుల ప్రాణాలతో ప్రభుత్వం చాలగటం ఆడుతుంది అని వారు ఆవేదన వ్యక్తం చేశారు...ఫుడ్ పాయిజన్ ఘటనలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలనీ వారు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాల కాలం పూర్తవుతున్నప్పటికీ ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించకుండా ప్రభుత్వ విద్య పట్ల దొంద వైఖరిన ప్రదర్శిస్తుందన్నారు.విద్యాశాఖ మంత్రి నీ కేటాయించకుండా విద్యారంగంపై సమీక్షా నిర్వహించకుండా విద్య వ్యవస్థను పూర్తిగా భ్రష్టు పట్టిస్తున్నారు పాఠశాలలు,సంక్షేమ హాస్టల్స్,గురుకులలో భోజనం నేరాలు చేసి జైల్లో ఖైదీలకన్నా గోరంగా విద్యార్థులకు మెస్ బిల్లుల అని ప్రశ్నిచ్చారు.ఇంకెంతకాలం పురుగులన్నం,నీలచారు అంటు రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా రోడ్లకి ఆందోళన బాట పడుతున్న ప్రభుత్వానికి కనికరం లేదా అని ప్రశ్నించారు. వరుస ఘటనలపై ముఖ్యమంత్రి బాధ్యత వహించి సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించలని అన్నారు, లేనియెడల పి డి ఎస్ యు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని వారు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు..

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 02 ఆగస్టు 2025.

సోమవారం ( 02 ఆగస్టు , 2025 ) రోజు న (నక్కలగుట్ట) శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయం నిర్మాణం దాత బోడ బద్దు నాయక్ హాజరై, ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణం కోసం మొగ్గు పోయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల సోషల్ మీడియా ఇంచార్జ్ బోడ మురళి నాయక్, ఆలయ పూజారి శ్రీనివాస్ , వెంకటాద్రి, సుమన్ తదితరులు పాల్గొన్నారు.



## పేదోడి కల సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం.

వరంగల్ జిల్లా: చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 02 ఆగస్టు 2025.పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్లు మండల నాయకుడు – మైబుసింగ్ రాథోడ్.రాష్ట్రంలో పేదోడి కళ సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ మండల నాయకుడు మైబు సింగ్ రాథోడ్ అన్నారు. దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు ఈ రోజు చెరువు కొమ్ము తండాలో ఇందిరమ్మ లబ్ధిదారు భూక్య శోభ బాలు లకు మైబు సింగ్ రాథోడ్ ఆధ్వర్యంలో ప్రొసీడింగ్ కాపీ అందించారు. ఇందిరమ్మ గృహ నిర్మాణానికి ముగ్గు పోసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను ప్రతి పేద వాడికి అందించాలనే సంకల్పంతో ఉందని అన్నారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారి సహకారంతో నియోజకవర్గం లోని గ్రామాలలో ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ సంక్షేమ ఫలాలు అందుతాయని లబ్ధిదారులు త్వరగా ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఆయన అన్నారు.పల్లె పల్లెల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టి ఆర్థికంగా పేదోడి కలను నెరవేర్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నారు..ఊరూరా సంబరాలు చేసుకుంటున్నారని ఆయన అన్నారు..ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి భూక్య మోహన్ నాయక్ పంచాయతీ కార్యదర్శి అవినాష్ భూక్య రవి కిషన్ నాయక్ మంగిలాల్ అనుకు తదితరులు పాల్గొన్నారు..




## జాతర సందడి కోసం వెండికొండ రెడీ

శ్రావణమాస బ్రహ్మోత్సవాలకు భారీ ఏర్పాట్లు భక్తుల రాకతో ముస్తాబవుతున్న సిద్దేశ్వరాలయం శంషాబాద్, ఆగస్టు4(ప్రజా గొంతుక): శ్రావణమాసం చివరి వారంలో అంగరంగ వైభవంగా జరిగే వెండికొండ సిద్దేశ్వర స్వామి జాతర కోసం ఏర్పాట్లు జోరుగా కొనసాగుతున్నాయి. శంషాబాద్ మండల ప్రజల ఆరాధ్య దైవం సిద్దేశ్వర స్వామి ఆలయంలో ఆగస్టు 8 నుంచి 11 రోజుల పాటు మహా రుద్రాభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ వ్యవస్థాపక చైర్మన్ మడపతి నరేందర్ తెలిపారు. 16న బసవేశ్వర ఆలయం నుండి ఉత్సవ విగ్రహాల ఊరేగింపు వెండికొండకు వైభవంగా జరుగుతుంది. వాహనాలపై అలంకరించి భక్తులు భజనలు చేస్తూ ఊరేగింపులో పాల్గొంటారు. 17న రుద్రాభిషేకం, అమ్మవారి కుంకుమార్చన, వీరభద్ర స్వామి అభిషేకం, అన్నపూజ జరుగుతాయి. రాత్రి 7 గంటలకు పార్వతీ-పరమేశ్వరుల కల్యాణ మహోత్సవం నిర్వహించనున్నారు. జాతర చివరి రోజు అగ్నిగుండాలు, మహా బిల్వార్చన, అమృతస్నానం వంటి ప్రత్యేక ఘట్టాలు ఉంటాయని నిర్వాహక కమిటీ తెలిపింది. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారి ఆశీర్వచనం పొందాలని కోరారు.

## కాళేశ్వరం ప్రాజెక్టు అవగాహన సదస్సు.

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 02 ఆగస్టు 2025.బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి వర్యులు గౌరవ శ్రీ కల్వకుంట్ల తారక రామారావు గారి పిలుపు మేరకు, నర్సంపేట గౌరవ మాజీ శాసనసభ్యులు శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు రేపు ఉదయం 11:00%గాఎ% గంటలకు ఎస్ ఎస్ గార్డెన్ ఊకల్ దగ్గర కాళేశ్వరం ప్రాజెక్టుపై అవగాహన సదస్సు నిర్వహించబడును.



మరియు స్థానిక సంస్థల ఎన్నికలపై జిల్లా పార్టీ సమన్వయ సమావేశం నిర్వహించబడునులి. కావున మండల నాయకులు.మాజీ జెడ్పిటిసి.మాజీ ఎంపీపీ,సొసైటీ చైర్మన్. మండల అధికార ప్రతినిధి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు.మండల ఉపాధ్యక్షులు. మండల ప్రధాన కార్యదర్శులు.ప్రచార కార్యదర్శులు. మండల మాజీ ప్రజా ప్రతినిధులు. గ్రామాల క్లస్టర్ బాధ్యులు, మాజీ సర్పంచులు,మాజీ ఎంపిటిసిలు. మండల యూత్ ప్రెసిడెంట్.మండల యూత్ నాయకులు.అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు.మాజీ వార్డ్ మెంబర్లు. గ్రామ కమిటీ నాయకులు.నాయకులు లతో పాటు పార్టీ ముఖ్య కార్యకర్తలు.హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాను...సమావేశం అనంతరం భోజనం ఏర్పాటు చేయడం జరిగింది... మీ బాల్నే వెంకన్న బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు... చెన్నారావుపేట మండలం...

## ఇంకెంత కాలం..ఈ నరకయాతన.?

కోలాన్ గూడా గేటు నుండి ఎలిమినేడు వరకు 5 కిలోమీటర్లు 2008వ సంవత్సరంలో.. వేసిన రోడ్డు ఇప్పటికీ పట్టించుకోని అధికారులు మూలమలుపుల దగ్గర పొంచి ఉన్న ప్రమాదం ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం కొలాన్ గూడా గేటు నుండి ఎలిమినేడు వరకు ఐదు కిలోమీటర్ల రోడ్డు 2008వ సంవత్సరంలో వేసిన రోడ్డు ఇప్పటివరకు ఏ ఒక్క అధికారి వచ్చి చూసిన పాపన పోలేదు ప్రమాదకరంగా మారిన రహదారి గుంతలతో వర్షం పడితే నిండిపోయి ప్రజలు నరకయాతనను మిగిలిస్తుంది నిత్యం వందల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగుతున్న ఈ మార్గం ఇప్పటికీ తీవ్ర ప్రమాదాలకు దారి తీసే పరిస్థితి చేరుకుంది ఈ రోడ్డులో చోటు చేసుకున్న ప్రతి గుంత ప్రయాణికులకు నష్టం కలిగించేలా మారుతున్నాయి. వర్షాలు పడితే ప్రతిసారి ఈ దారి మరింత ప్రమాదకరంగా మారడంతో ప్రజలు నీటి లోనే వాహనాలు మూలమలుపుల పైన గుంతలు కనిపించక కింద పడిపోతూ



గాయాల పాలవుతున్న ఘటనలు నిత్యం చేసుకుంటున్నాయి ఈ పరిస్థితిపై ఉన్నత అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని మరమ్మతులు చేపట్టాలి ఇది సాధారణ అభివృద్ధి కాదు ప్రజల ప్రాణాలతో కూడిన బాధ్యతగా గుర్తించి ప్రజల ఇబ్బందులు రోజురోజుకు పెరిగిపోతున్నాయి తాత్కాలికంగా అయినా మరమ్మత్తులు చేపట్టి వాహనదారులకు ఉపశమనం కల్పించాలని స్థానికులు వేడుకుంటున్నారు అధికారులు వెంటనే స్పందించి సమస్య ప్రత్యేక మే మరమ్మతులు చేపట్టాలని ఇది ప్రజల ప్రాణాలతో కూడిన బాధ్యత గుర్తించి ప్రజల సమస్యల పట్ల చలనం కలపరచాలని ప్రజలు వేడుకుంటున్నారు



## మూలమలుపు వద్ద చెట్లను తొలగించిన ఎస్ఐ దీకొండ రమేష్

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పోత్కపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఇందుర్తి నుండి గూడెం వైపు వెళ్లే దారిలో మూల మలుపుల వద్ద చెట్లు, ముళ్ళ పొదలు అధికంగా పెరిగి మూల మలుపుల వద్ద రాకపోకలకు అంతరాయం కలుగుతు వాహనదారులకు వచేపోయే బండ్లు సరిగా కనబడక అక్సిడెంట్ లు అయ్యే అవకాశాలుంటాయని అన్నారు. పోత్కపల్లి ఎస్ఐ దీకొండ, రమేష్ ఆధ్వర్యంలో సోమవారం మూల మలుపుల వద్ద ముళ్ళ పొదలను చెట్లను తొలగించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ప్రజలతో మాట్లాడుతూ.. వాహన దారులు నెమ్మదిగా డ్రైవింగ్ చేయాలి, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకూడదని, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, వాహన దారులు తప్పక హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు, మూల మలుపుల వద్ద, రోడ్ దాటేటప్పుడు ముందు వచ్చే వాహనాలను చూసి నెమ్మదిగా దాటాలని తెలిపారు.



## చిన్నారిని ఆశీర్వదించిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ .

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 02 ఆగస్టు 2025. చెన్నారావుపేట మండలం అమీనాబాద్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ ముఖ్య నాయకులు గుండెబోయిన రమేష్ మేన కోడలు చౌగాని తన్వీ నూతన వస్త్ర అలంకరణ వేడుక, మేనల్లుడు ఉజ్వల్ పంచె కట్టు వేడుక మహబుబాబాద్ లో ఫంక్షన్ హాల్ లో జరగగా ,ఈ కార్యక్రమానికి హాజరైన మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చీర అశోక్, మాజీ వార్డ్ సభ్యుడు మురహరి శంకర్ , ఊరుగొండ కుమారస్వామి గుండెబోయిన, బిక్షపతి ,మిల్కూరి రవీందర్ రెడ్డి ,బండి దిలీప్ ,దార రంజిత్, కర్ధూరి రఘు ,నాంపల్లి అబ్బయ్య, సింగరాబోయిన రాజు మంద శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.



## మర్రిగూడ లో దివ్యాంగుల కమిటీలు.

(ప్రజా గొంతుకు ప్రతినిధి పోలేమల్లయ్య మర్రిగూడ): మర్రిగూడ మండలంలోని లెంకలపల్లి ఎర్రగండ్లపల్లి గ్రామాల్లో దివ్యాంగులు, చేయూత పింఛన్దారుల నూతన కమిటీలను సోమవారం మండల కేంద్రంలోఏర్పాటు చేశారు. మర్రిగూడ మండల వికలాంగుల పోరాట సమితి అధ్యక్షులు మేతరి రాములు ఆధ్వర్యంలో కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు మేడి శంకర్ ,జిల్లా ఉపాధ్యక్షుడు జిల్లా తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## భం భం భోలే హర హర మహాదేవ,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి యువకిశోర్ పటాన్చెరు ఆగస్టు 4, శ్రావణ మాసం పురస్కరించుకుని పటాన్‌చెరులో నిర్వహించిన బోల్ భం కావడి యాత్ర కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు, మరియు మహాప్రసాదాన్ని వితరణ చేశారు. శ్రావణ మాసం ఆరంభాన్ని పురస్కరించుకుని పటాన్‌చెరు పట్టణంలోని అల్విన్ కాలనీలో ఒడిశా వాసుల ఆధ్వర్యంలో శివనామస్మరణతో



నిండిన బోల్ భం కావడి యాత్ర నిర్వహించబడింది. ఈ యాత్ర భక్తి, శ్రద్ధ, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలిచింది. ఇంద్రేశం గ్రామంలోని శివాలయం నుంచి ప్రారంభమైన ఈ యాత్ర ఆలయ ఘంటాధ్వనులు, భజనలు, డప్పులు, శంఖనాదాలతో సాగింది. భక్తులు “భం భం భోలే. హర హర మహాదేవ శంభో శంకర” అంటూ శివుని నామస్మరణలో పాల్గొన్నారు. పవిత్ర గంగ జలాన్ని మోస్తూ, కావడిని భుజాన వేసుకుని అల్విన్ కాలనీ శివాలయం వరకు పాదయాత్రగా చేరుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టిఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్ శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు స్వయంగా మహాప్రసాదాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ పటాన్‌చెరు అనేది మినీ ఇండియా లాంటిది, దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలు ఇక్కడ ఐక్యతతో నివసిస్తున్నారు. శ్రావణ మాసం కాలంలో ఒడిశా వాసులు భక్తితో నిర్వహించిన ఈ బోల్ భం కావడి యాత్ర ఎంతో పవిత్రతను ప్రతిబింబిస్తోంది. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలకు నా సంపూర్ణ మద్దతు ఉంటుంది, అని తెలిపారు. ఈ యాత్రలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమాన్ని నిర్వహించిన ఒడిశా సంఘ సభ్యులు, స్వయంసేవకులు, యువతకు స్థానికులు అభినందనలు తెలిపారు.లి

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం
05 ఆగస్టు 2025

# అమలు కాని హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్

**నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ప్రజా గొంతుక న్యూస్ 04 08 2025**




మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో బాలాజీ ఫంక్షన్ హాల్ లోజిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో జరిగింది ,ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి , జిల్లా పరిషత్ మాజీ జడ్పీ చైర్ పర్సన్ హేమలత శేఖర్ గౌడ్, మెదక్ జిల్లా సీనియర్ పార్టీ నాయకులు కంటారెడ్డి తిరుపతి రెడ్డి లు హాజరైనారుజిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అమలుకాని హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ...ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ మళ్లీ పాత రోజులను ప్రజల ముందటికి తెస్తున్నారు 2014 ముందు ఎలాగైతే గత ప్రభుత్వాలలో రైతులు మందు సంచుల కోసం లైన్లో చెప్పులు ఆధార్ కార్డులు పెట్టారో ఇదే తరహాలో నేటి ప్రజా పాలనా అని చెప్పుకొని గద్దెనెక్కిన ప్రభుత్వంలో కూడా రైతులకు అదే పరిస్థితి దాపురించింది.. రైతులకు సన్న వడ్లు పండిస్తే బోనస్ ఇస్తామని చెప్పి మోసం చేసిన ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే విధంగా మెదక్ జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ వద్ద గౌరవ మాజీ మంత్రి హరీష్ రావు గారి ఆధ్వర్యంలో ఈనెల 7వ తేదీన జిల్లా రైతులతో భారీ ధర్నా కార్యక్రమం ఉంటుందని తెలియజేశారు.. నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలనలో అన్ని వర్గాల వారు ఇబ్బందులు పడుతున్న కానీ ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదు మెదక్ జిల్లాలో సగటు వర్షపాతాలు నమోదు కాక రైతులు ఆకాశానికి చూస్తూ ఉంటే అటు సింగూర్ నుండి ఇటు ఘనపురం ఆయకట్టకు నీళ్లు విడుదల చేయకుండా రైతులను ఇబ్బంది పెడుతున్నారు. ఇటు కొండపోచమ్మ సాగర్ నుండి హల్దీ ప్రాజెక్టులోకి నీళ్లు వదిలితే దాదాపు నాలుగు మండలాల ప్రజలకు సాగునీటి కష్టాలు తప్పుతాయి ఆ విధంగా ఆలోచించకుండా వెంటనే ఇటు కొండపోచమ్మ సాగర్ నుండి సింగూర్ నుండి నీళ్లు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. అలాగే నర్సాపూర్ నియోజకవర్గంలో ప్రజల నుంచి ఎన్నుకోబడ్డ ఎమ్మెల్యేను కాదని అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ ప్రోటోకాల్ పాటించకుండా ప్రతిపక్ష ఎమ్మెల్యేలను అవమానిస్తున్నారు గతంలో కేసీఆర్ ప్రభుత్వంలో ఎక్కడైనా ఇలాంటి సంఘటనలు జరిగాయా ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేలకు కూడా గత ప్రభుత్వంలో సరైన గౌరవం ఇచ్చి కార్యక్రమాలు చేయించిన ఘనత కేసీఆర్ గారిది.. ఇప్పటికీ మెదక్ జిల్లాలో 40 శాతం మందికి రుణమాఫీ కాక సన్న వడ్లు పండించిన రైతులకు 500 బోనస్ ఇవ్వకుండా మోసం చేసిన ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని మెదక్ జిల్లా కేంద్రంలో ఏడవ తారీఖు జరిగే ధర్నా కార్యక్రమానికి రైతులు నాయకులు కార్యకర్తలు అందరూ తరలిరావాలని కోరారు.. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్ నర్సాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ అశోక్ గౌడ్ మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్ మెదక్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లు కృష్ణారెడ్డి బట్టి జగపతి ,మాజీ జడ్పీటీసీలు మండల పార్టీ అధ్యక్షులు సీనియర్ నాయకులు పాల్గొన్నారు..

## గానుగుపహాడ్ – చీటకోడూర్ వంతెనలను

# త్వరితగతిన నిర్మించాలి..

**టీజేయు జనగామ జిల్లా అధ్యక్షుడు భూస రమేష్ యాదవ్**




జనగామ, జులై 04 ( ప్రజా గొంతుక) జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం ముందు గానుపహాడ్ చిటకోడూర్ వంతెన సాధన సమితి ఆధ్వర్యంలో సోమవారం రోజున ఎనిమిదవ రోజు సాధన సమితి అధ్యక్షులు యాసారపు కర్ణాకర్ ప్రధాన కార్యదర్శి ఏనుగు సిద్ధులు ఆధ్వర్యంలో ఎనిమిదవ రోజు రిలే నిరాహార దీక్షలు, కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమానికి తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా కమిటీ మద్దతు తెలుపుతూ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బూస రమేష్ యాదవ్ మాట్లాడుతూ.. జనగామ నుండి హుస్నాబాద్ వెళ్లే రహదారి ఎప్పుడూ రద్దీగా ఉంటుందని ప్రజలు ప్రతి అవసరానికి జిల్లా కేంద్రానికి వచ్చి వెళ్తూ ఉంటారని కరీంనగర్ వెళ్లే ప్రజలు కూడా ఉప్పల్,ఘట్కేసర్ వాసులు దాదాపు ఈ మార్గం నుండే ప్రయాణాలు కొనసాగిస్తూ ఉంటారు. నిత్యం సరుకు రవాణా కూడా ఎక్కువ జరుగుతూ ఉంటుంది. ఇప్పటికే చాలా ప్రమాదాలు జరిగాయి వంతెన నిర్మాణం శంకుస్థాపన చేసి ఏండ్లు గడుస్తున్న కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులు స్పందించడం లేదు దీనివలన ప్రజలు చాలా ఇబ్బందులకు గురికావాల్సి వస్తుంది. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని చిటకోడూరు వంతెన కూడా వెంటనే నిర్మాణం చేపట్టాలని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ (టి జే యు) డిమాండ్ చేస్తూ దీక్షకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ తెలంగాణ స్టేట్ ఉమెన్స్ వింగ్స్ చైర్మన్, డాక్టర్ డి నవ్య, శ్రీ లలిత జనగామ హ్యూమన్ రైట్స్ చైర్మన్,బానోత్ అరుణ్ కుమార్ వైస్ చైర్మన్ రమావత్ తిరుపతి, ఆర్టిఐ చైర్మన్ బాల్ దే ఉమాపతి, కన్స్యూమర్ చైర్మన్ బి రాజు, ఏ సతీష్, తెలంగాణ జర్నలిస్టు యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం రమేష్ యాదవ్ ప్రధాన కార్యదర్శి మంచి కట్ల రాజేష్, కోశాధికారి నవీన్ చారి, సహాయ కార్యదర్శి అప్రోజు, మరియు తదితరులు సంఘీభావం తెలిపారు.

## రిజర్వాయర్లను సందర్శించిన

# గంగం సతీష్ రెడ్డి

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు ధర్మసాగర్, బొమ్మకూర్, వెల్దండ, గండిరామారం, కన్నబోయిన గూడెం రిజర్వాలను బచ్చన్నపేట సర్పంచ్ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి బిఆర్ఎస్ నాయకులు కలిసి సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ 10 సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కుంటలు, చెరువులు నీళ్లతో కళకళలాడాయని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత చెరువులు కుంటలు నింపకపోవడంతో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుందని తెలియజేశారు. రైతుల తరుపున నిలబడి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డితో కలిసి చెరువులు, కుంటలు నింపే దాకా పోరాటం చేస్తామని తెలియజేశారు. బచ్చన్నపేట మండలంలో ఉన్న గ్రౌండ్ రిపోర్టును ఎమ్మెల్యే పల్లా దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, ఇరిగేషన్ అధికారులతో నీళ్లు విడుదల చేసి అన్ని చెరువులు కుంటలు నింపాలని ఎమ్మెల్యే పల్లా మాట్లాడారని తెలియజేశారు. ఇప్పటికైనా అధికారులు తీరు మార్చుకొని ప్రతి గ్రామంలో చెరువులను నింపాలని కోరారు.





# ఎంజెపి హాస్టల్ ను సందర్శించి తనిఖీ చేసిన సీఐ

ప్రజా గొంతుక న్యూస్ / శాయంపేట ఆగస్టు 4 హనుమకొండ జిల్లా శాయంపేట మండలం లోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల బాలికల హాస్టల్ మరియు కస్తూర్బా గాంధీ హాస్టల్ ను శాయంపేట సిఐ రంజిత్ రావు ,ఎస్సై పరమేశ్వర్ సందర్శించి తనిఖీ చేశారు ఈ సందర్భంగా విద్యార్థులకు వడ్డించే ఆహారాన్ని ఎలా ఉందో ఆరా తీశారు బియ్యాన్ని పరిశీలించి విద్యార్థులకు పెడుతున్న భోజనం వంట రూమ్ ను, స్టోర్ రూమ్ ను పరిసరాల పరిశుభ్రతను పట్ల ఆరా తీసి ఆడపిల్లలకు డ్రగ్స్ మరియు మత్తు పదార్థాల ద్వారా జరిగే దుష్ప్రభవాల గురించి విద్యార్థులకు వివరించి సైబర్ క్రైమ్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని డ్రగ్స్ కి యువత బానిస కాకూడదని విద్యార్థులకు తెలియజెప్పారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు, మరియు పోలీస్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.